అర్థగణాంక శాఖ

తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్





# పంటకోత ప్రయోగాలను నిర్వహించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు



అర్థగణాంక శాఖ

తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్

ఎ. సుదర్శన్ రెడ్డి
సంచాలకులు
అర్థగణాంక శాఖ,
తెలంగాణ ప్రభుత్వం,
హైదరాబాద్

# ముందు మాట

"పంటకోత ప్రయోగములను నిర్వహించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు" అర్థగణాంక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ వారి మొదటి పుస్తక ప్రచురణ. ఈ పుస్తకములో పంటకోత ప్రయోగములను నిర్వహించేందుకు సూచనలు మరియు పద్ధతి తెలియజేయడమైనది.

ఈ పంటకోత ప్రయోగాల ద్వారా వచ్చిన ఫలితాలు వినియోగించి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో హెక్టారుకు పంట సగటు దిగుబడి అంచనా వేయుటకు, పంటల వారిగా ఉత్పత్తి అంచనా వేయుటకు, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం(పి.ఎం.ఎఫ్.బి.వై) అమలు పరుచుటకు, కరువు మండలాలను గుర్తించుటకు, ముందస్తు అంచనాలు తయారుచేయుటకు, వ్యవసాయానికి సంబంధించిన రాష్ట్రీయ మరియు జాతీయ స్థూల ఆధాయమును అంచనా వేయుటకు, పంటల వారిగా ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాలు చేయుటకు మరియు పంటల ఆధారంగా పరిశ్రమలు స్థాపించుటకు ఎంతో ఉపయోగపడుచున్నది.

ఈ పుస్తకము నూతనముగా నియమించబడిన వ్యవసాయ విస్తరణ అధికారులకు, గ్రామ రెవిన్యూ అధికారులకు మరియు అర్థగణాంకశాఖ లోని పనిచేయుచున్న వారందరికి ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాము. ఈ ప్రచురణకు కృషి చేసిన వ్యవసాయ గణాంక విభాగంలోని సిబ్బందిని అభినందించుచున్నాను.

ఈ పుస్తకములోని వివరములను ఇంకా మెరుగు పరుచుటకై ఇవ్వబడు సలహాలు మరియు సూచనలు ఆహ్వానిస్తున్నాము. ఇట్టి సూచనలు శ్రీ.జి. దయానందం సంయుక్త సంచాలకులు గారి Mail Address: dd.dests.isd@gmail.com కు తెలియచేయగలరు.

హైదరాబాద్
తేది:16-08-2017

సంచాలకులు

## విషయ సూచిక


| వరుస సంఖ్య | విషయము | పేజి నంబరు |
|---|---|---|
| 1 | పరిచయం | 1 |
| 2 | పంట ఉత్పత్తి అంచనా వేయు విధానం | 1 |
| 3 | అంచనాలు తయారు చేయు పంటలు | 3 |
| 4 | సమర్పించవలసిన ఫారాలు మరియు పంపుటలో తీసుకోవలసిన చర్యలు | 5 |
| 5 | పంట ఉత్పత్తి నిమిత్తం పంటకోత ప్రయోగాలు నిర్వహించు విధానం | 8 |
| 6 | వ్యవసాయ బీమా పథకము | 9 |
| 7 | పంటకోత ప్రయోగాలను (సి.సి.ఇ.లు) నిర్వహించడం | 11 |
| 8 | కరువు మండలాల గుర్తింపు కొరకు | 13 |
| 9 | సర్వే నెంబరు ఎంపిక | 14 |
| 10 | సబ్ డివిజన్- నెంబరు ఎంపిక | 16 |
| 11 | పొలములో మడి (క్షేత్రం) ఎంపిక | 17 |
| 12 | ప్లాటు ఎంపిక | 18 |
| 13 | సాళ్ళ పద్ధతి | 22 |
| 14 | పంటకోత ప్రయోగాల పర్యవేక్షణ | 30 |
| 15 | ఫారము-1 (ఆహార మరియు ఆహారేతర పంటల అంచనా వివరములు) | 35 |
| 16 | ఫారము -2 (ఆహార మరియు ఆహారేతర పంటల అంచనా వివరములు) | 39 |
| 17 | ఫారము-3 (పికింగ్ లకు సంబంధించిన పంటలకు) | 43 |
| 18 | ఫారము-3 (నాన్ పికింగ్ లకు సంబంధించిన పంటలకు) | 45 |
| 19 | పండ్లు, కూరగాయలు మరియు చిరు పంటలపై పంటకోత ప్రయోగములు నిర్వహించు పద్ధతి | 47 |
| 20 | గ్రామముల ఎంపిక (షెడ్యూలు 0.0 ) | 49 |
| 21 | తోటల ఎంపిక (షెడ్యూలు 1.0: మామిడి, జీడిమామిడి, కొబ్బరి, నిమ్మ, బత్తాయి మరియు జామతోటల ఎంపిక) | 52 |
| 22 | ఫార్మేట్-1 పండ్లు కూరగాయల పంటల అంచనా ( 1.0 షెడ్యూలు తోటల జాబితా ) | 64 |
| 23 | ఫార్మేట్-2 పండ్లు కూరగాయల పంటల అంచనా (అరటి తోటల జాబితా) | 65 |
| 24 | ఫార్మేట్-3 పండ్లు కూరగాయల పంటల అంచనా ( 1.1 షెడ్యూలు తోటల జాబితా ) | 66 |

| వరుస సంఖ్య | విషయము | పేజి నంబరు |
|---|---|---|
| 25 | ఫార్మేట్-4 షెడ్యూలు 1.1 తోటల ఎంపిక మరియు తోటల వివరముల జాబితా | 68 |
| 26 | ఫార్మేట్-5 షెడ్యూలు 1.2 దిగుబడి ఫలితములు (మామిడి/జీడి మామిడి/నిమ్మ/బత్తాయి/జామ) | 69 |
| 27 | ఫార్మేట్-6 షెడ్యూలు 1.2 దిగుబడి ఫలితములు (కొబ్బరి పంట) | 72 |
| 28 | ఫార్మేట్-7 షెడ్యూలు 1.2 దిగుబడి ఫలితములు (అరటి పంట) | 74 |
| 29 | పంటకోత ప్రయోగములో చేరని పంటల దిగుబడి అంచనాల సేకరణ | 76 |
| 30 | రబీ మరియు ఖరీఫ్ కాలంలో పంటకోత కిందకు రాని పంటల యొక్క జాబితా (Non-cc) | 80 |
| 31 | ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ( ఫారము-1 ఎంపికయిన పొలముల వివరములు) | 82 |
| 32 | ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ( ఫారము-2 పంటకోత దిగుబడి వివరములు) | 86 |
| 33 | వ్యవసాయ పంటల ధరలు | 90 |
| 34 | రేండం నెంబర్ల యొక్క జాబితా (LIST OF RANDOM NUMBERS) | 91 |

# పంటకోత ప్రయోగములు

## 1. పరిచయం :

అర్ధగణాంకశాఖ వారు ఆరు దశాబ్దాలుగా పంటల దిగుబడి అంచనా కొరకై వివిధ శాఖల సహాయ సహకారాలతో పంటకోత ప్రయోగాలు నిర్వహించుచున్నారు. కొత్త ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ గణాంకాల పరిశోధన సంస్థ (IASR) సూచించిన పద్ధతిని "పంటకోత ప్రయోగాల సర్వే" నిర్వహించుటకు అనుసరింపబడుతున్నది.

**2. ఉద్దేశం :** ఈ పంటకోత ప్రయోగముల ముఖ్య ఉద్దేశం.

1. జిల్లా లేక రాష్ట్రస్థాయిలో హెక్టారుకు పంట సగటు దిగుబడి ఉత్పాదకత (Productivity) అంచనా వేయుటకు
2. పంటల వారిగా ఉత్పత్తి (Production) అంచనా వేయుటకు
3. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం (పీ.ఎం.ఎఫ్.బీ.వై) అమలు పరుచుటకు
4. కరువు మండలాలను (Drought mandals) గుర్తించుటకు మరియు ఇన్-పుట్ సబ్సిడి ప్రకటించుటకు
5. ముందస్తు అంచనాలు (Advance Estimates) తయారు చేయుటకు
6. వ్యవసాయానికి సంబంధించిన రాష్ట్రీయ మరియు జాతీయ స్థూల ఆధాయమును అంచనా వేయుటకు
7. పంటల వారిగా ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాలు చేయుటకు
8. పంటల ఆధారంగా పరిశ్రమలు స్థాపించుటకు.

## 3. పంటఉత్పత్తి అంచనావేయు విధానం:

పంటకోత ప్రయోగముల ద్వారా పంట వారీగా వచ్చిన సగటు దిగుబడి మరియు పంటల క్రింద వేసిన విస్తీర్ణము ఆధారంగా పంటల ఉత్పత్తిని అంచనావేయుట జరుగుతుంది. పంటల వివరములు తెలుసుకొనుటకు రాష్ట్రములో వ్యవసాయ గణన ప్రతి సంవత్సరం రెండు ఋతువులలో గ్రామరెవిన్యూ అధికారుల సహకారముతో నిర్వహించబడుతున్నది. ఈ ఋతువులను ఖరీఫ్ (జూన్ మొదటి తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు విత్తనములు వేయు కాలము) మరియు రబీ (అక్టోబర్ 1వ తేది నుండి మార్చి 31 వ తేది వరకు విత్తనములు వేయు కాలము) అని అందురు.

➢ **పంటఉత్పత్తి** = పంటక్రింద వేసిన విస్తీర్ణము X పంటక్రింద వచ్చిన సగటు దిగుబడి

ఈ గణన ద్వారా సేకరించిన పంటల వివరములను జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సమన్వయ(Reconciliation Committee) కమిటీ సభ్యులయిన వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ, నీటిపారుదలశాఖ మరియు భూగర్భజలశాఖ అధికారులచే ఆమోదం పొందిన తర్వాత అర్ధగణాంకశాఖ వారి website "ecostat,Telangana.gov.in"లో ప్రభుత్వ/ప్రభుత్వేతర సంస్థలు మరియు ప్రజల ఉపయోగార్ధం, గ్రామాల క్రమములో పంటల వారిగా నీటిపారుదల గల మరియు వర్షాధారము గల పంటల విస్తీర్ణమును, ఖరీఫ్ 2016వ సంవత్సరం నుండి ఉంచడం జరుగుతున్నది.

## 4. ప్రతిరూప రచన (SAMPLING DESIGN) :

ఈ ప్రయోగాలు బహుదశ స్థరిత యాదృశ్చిక ప్రతిరూప పద్దతిలో(Multi stage statified random sampling)నిర్వహించబడుచున్నవి. ఇందుకు మండలమును స్థరితముగాను (స్ట్రాటమ్), స్థరితములోని గ్రామములను ప్రాథమిక యూనిట్ గాను, ఎంపికైన గ్రామములోని మడి లేక పొలమును పరోక్ష యూనిట్ గాను మరియు ఎంపికైన పొలములోని నిర్దిష్ట పరిమాణము గల ప్లాటును అంతిమ యూనిట్ గాను పరిగణిస్తారు.

1) రాష్ట్రము → మండలము → గ్రామము → సర్వేనెంబర్ → సబ్ డివిజను నెంబరు → మడి/పొలము → ప్లాటు → నిర్దిష్ట పరిమాణములో (2mx2m, 5mx5m, 10mx10m) పంటకోత పనులు నిర్వహించడం.

## 5. ప్లాటు పరిమాణం : ఎంపిక చేసిన పంటల ప్రయోగాలను దిగువ తెలిపిన విధంగా నిర్ణీత ప్లాటు పరిమాణంలో నిర్వహించవలసి వుంటుంది.

| పంట పేరు | ప్లాటుపరిమాణం | కర్ణము |
|---|---|---|
| వరి, జొన్న, సజ్జ, రాగి, కొర్ర, మొక్కజొన్న, పెసర, ఉలవ, మినుము, శనగ, సోయాబీన్ | 5 మీ. X 5 మీ. | 7.07 మీ. |
| కంది, పత్తి, నువ్వులు, ఆముదం | 10 మీ. X 10 మీ. | 14.14 మీ. |
| ఉల్లి పాయలు | 2 మీ. X 2 మీ. | 2.83 మీ. |



చదరము = 5 మీ X 5 మీ

కర్ణము = 7.07 మీ

5 మీ



చదరము = 10 మీ X 10 మీ

కర్ణము = 14.14 మీ

10 మీ

## 6. ప్రతిరూప పరిమాణము: (SAMPLE SIZE)

ప్రతిరూప పరిమాణము అంటే ఏ పంటక్రింద ఎన్ని పంటకోత ప్రయోగాలు చేయాలి అనేది పంటకోత ప్రయోగముల ఉపయోగమును బట్టి ఉంటుంది. అంటే (i) పంటలవారీగా దిగుబడి అంచనాలు తయారు చేయుటకు, (ii)వ్యవసాయ బీమ పథకాన్ని అమలు పరుచుటకు (iii) కరువు మండలాలు గుర్తించుటకు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

### (i.ఎ) పంటల దిగుబడి అంచనా వేయుటకు :

పంటలవారీగా ప్రతిరూప పరిమాణమును రాష్ట్రస్థాయిలో అర్ధగణాంకశాఖ వారు ప్రతి పంట క్రింద నిర్వహించబడు ప్రయోగాల సంఖ్యను, రాష్ట్రస్థాయిలో సరాసరి దిగుబడుల అంచనాల్లో కావలసినంత సునిసితత్త్వము సాధించు విధముగా నిర్ణయించబడును. దీనికి గత సంవత్సరము తయారు చేసిన అంచనాల్లో బయల్పడిన ప్రతిరూప దోషాలే (Sampling Errors)ఆధారము. ఆ తరువాత ఆ మొత్తము ప్రతిరూప సంఖ్యను, వివిధ జిల్లాలకు, ఆ జిల్లాలలోని వివిధ మండలాలకు వాటిలోని పంటల క్రిందనున్న విస్తీర్ణమునకు ధామాషాలో (Propotionately) కేటాయించబడును. మండలములోని గ్రామాలను ఆ సంవత్సరములో (టి.ఆర్.ఏ.ఏస్.) పథకము క్రింద ఎంపికైన గ్రామాలనుండి ఎంపికచేయబడుతాయి, ఒక్కొక్క గ్రామంలో రెండేసి పంటకోత ప్రయోగాలను వేరువేరు సర్వే సెంబర్లలో నిర్వహించబడును.

### (i.బి) అంచనాలు తయారుచేయు పంటలు :

32 పంటల దిగుబడి అంచనా వేయుటకు పంటకోత ప్రయోగాలు నిర్వహించబడుతున్నవి అవి (ఎ) 11 ప్రధానమైన ఆహార పంటల, (బి) 9 ఆహారేతర పంటల, (సి) 7 పండ్ల పంటల, (డి) 4 కూరగాయల పంటల మరియు (ఇ) పసుపు పంటలపై అంచనావేయుటకు ఈ పంటకోత ప్రయోగాలను నిర్వహించబడుచున్నవి.

**ఎ) ఆహార పంటలు :** వరి,(నీ.పా) మరియు (వర్షాధారం), జొన్న, సజ్జ, రాగి, కొర్ర, మొక్కజొన్న, కంది, పెసర,మినుము, శనగ, సోయాబీన్.

**బి) ఆహారేతర పంటలు :** వేరుశనగ, నువ్వులు, ప్రొద్దుతిరుగుడు, ఆముదము, మిరప, చెఱకు(P), చెఱకు(R), పొగాకు(V), పొగాకు(N), మరియు ప్రత్తి పంటలను ఈ ప్రయోగముల కొరకై చేపట్టబడి యున్నవి.

- తొమ్మిది (9) పంటలు అనగా వరి (నీ.పా), జొన్న, మొక్కజొన్న, పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, మిరప పంటలను రెండు కాలములలోను అనగా ఖరీఫ్ మరియు

రబీ కాలములలో ప్రయోగములు జరుపబడుచుండగా, మిగతా పంటలకు సంబంధించి అవి ఎక్కువగా పండించు కాలములోనే ఈ ప్రయోగములను నిర్వహించబడుచున్నవి.

**సి) పండ్లు:** 1. మామిడి 2. జీడిమామిడి 3. కొబ్బరి 4. నిమ్మ 5. బత్తాయి 6. జామ 7. అరటి

**డి) కూరగాయలు:** 1. టొమాటో (ఖరీఫ్ మరియు రబీ) 2.బెండ 3.ఉల్లి (ఖరీఫ్ మరియు రబీ)

**ఇ) చిరు పంటలు:** పసుపు.

## 7. ప్రాథమిక కార్యకర్తలు :

పంట దిగుబడి ప్రయోగాలను నిర్వహించుటకు మండల MPSO మరియు వ్యవసాయశాఖ AEOలు ప్రాథమిక కార్యకర్తలుగా ఉంటారు. పంటల వారిగా సంవత్సరములో కేటాయించిన ప్రయోగాలను వారి మధ్య 50:50 నిష్పతిలో కేటాయించబడును. ఒక పంటపై ఒక గ్రామములో ఒక సీజనులో ఒక ప్రాథమిక కార్యకర్త మాత్రమే పంట ప్రయోగాలు చేయాలి. అంటే ఒక పైరుపై ఒక గ్రామములో ఒక సీజనులో ఇద్దరు ప్రయోగాలు చేయరాదని అర్థం. అదే వ్యవసాయ భీమ పథకాన్ని అమలు పరుచుటకు అన్ని పంటకోత ప్రయోగాలను AEO's లు నిర్వహించెదరు. AEOలు లేని గ్రామంలో Part time primary workers ఈ పంటకోత ప్రయోగాలు నిర్వహించెదరు.

ప్రతి సంవత్సరం మే, జూన్ నెలలలో ఖరీఫ్,రబీ సీజన్లలో ప్రయోగాలు చేయవలసిన గ్రామాలు పైర్లతో సహా నాలుగు అంకెలు గల రెండు యాదృశ్చిక సంఖ్యల జాబితా (రేండంనెంబర్లు) సరఫరా చేయబడును, ప్రాథమిక కార్యకర్తలందరికీ అదేవిధంగా తనిఖీ అధికార్లకు పంట దిగుబడి ప్రయోగాలపై శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది.

### ప్రాథమిక కార్యకర్త నిర్వహించవలసిన విధులు :

1) గ్రామస్థాయిలో, ఎంపిక చేసిన పంట విత్తనాలు వేయడాన్ని నిర్ధారించడం.
2) ప్రయోగాలన్నింటి కోసం, సర్వే/సబ్-డివిజన్ నంబరును మరియు క్షేత్రాన్ని ఎంపిక చేయడం, ప్రయోగానికి కావలసిన ప్లాట్లను గుర్తించడం. రైతుతో సంప్రదించి అవసరమైన వివరాలన్నింటిని ఫారం-1 లో భర్తీ చేసి వారం లోపల (MPSO)కు అందచేయాలి.
3) ఎంపిక చేసిన పంటయొక్క అన్ని పంటకోత ప్రయోగములు పూర్తయిన వెంటనే ఫారం-2ను (MPSO)పరిశీలన నిమిత్తం, సంబంధిత తహాశీల్దారు వారి కార్యాలయమునకు సమర్పించాలి. ప్రకృతి వైపరీత్యాలు మినహా, ప్రయోగాత్మక క్షేత్రంలోని పంట ఎలాంటి పరిస్థితులలోను చెదిరి పోకుండా చూడడానికై, పంటకోత పూర్తయ్యేంత వరకు ఎంపిక చేసిన

క్షేత్రాలలో నియమితకాలిక సందర్శనలు, సంబంధిత రైతుతో సంప్రదింపులు జరపడం అత్యవసరం.

4) బీమా అనేది సున్నితమైన, కొన్ని న్యాయపరమైన అంశాలతో కూడుకొని ఉన్నందున, ప్రయిమరీవర్కరు, ఎంపికచేసిన క్షేత్రాలపై నిరంతరం నిఘాను ఉంచాలి మరియు ప్రయోగాత్మక ప్లాటుకు ఉద్దేశపూర్వకంగా ఎలాంటి నష్టం కలిగించడానికి లేదా అట్టి నష్టాన్ని కలిగించడానికై ఏదేని బలప్రయోగాన్ని వినియోగించడానికి, దిగుబడులపై ప్రభావం కలిగించడానికి ఎట్టి పరిస్థితులలోను ఎవరిని అనుమతించరాదు.

5) గ్రామములో ఎంపికచేసిన పంటకోత మొదలైనచో, ఎంపికచేసిన పొలము యొక్క రైతును నిరంతరం సంప్రదించి ప్లాటులో పంటకోత తేదీని ముందుగా తెలుసుకోవాలి.

6) సాధారణంగా అన్ని గ్రామాలలో పంటకోత ఒకే సమయంలో ప్రారంభమవుతుంది. కనుక ఎంపిక చేసిన గ్రామాలన్నింటిలో ఒకటి తరువాత మరొకటిగా ప్రతి పంటకోతను నిర్వహించడం కష్టం. కనుక ప్రయిమరీ వర్కరు పంటకోత సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

7) పంటకోత ప్రయోగాలను నిర్వహించే విషయంలో ప్రతిపాదించిన సూత్రాలలో ఏదేని అతిక్రమణ లేదా ఉల్లంఘనకు ప్రయిమరీ వర్కరుదే భాధ్యత.

8) ఇన్సూరెన్స్ యూనిట్లోని గ్రామాల వారిగా పంట విత్తన/నాటిన విస్తీర్ణపు వివరములు సర్వే నెంబరు వారిగా సేకరించవలెను.

9) పంటకోత ప్రయోగాల వివరాలు తప్పకుండా Directorate web site లో నమోదు చేయాలి.

- ప్రయిమరీ వర్కర్ల సాంకేతిక పనితీరును మండల స్థాయిలో MPSO మరియు మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షిస్తారు.

## 8. సమర్పించవలసిన ఫారాలు మరియు పంపుటలో తీసుకోవలసిన చర్యలు:-

**పంట దిగుబడి అంచనా వేయుటకు నిర్వహించు పంటకోత ప్రయోగాల వివరాలు ఈ క్రింద ఇవ్వబడిన మూడు ఫారాలలో సమర్పించవలెను.**

### ఫారం – 1:

ప్రయోగపు పంటల నాట్లు పూర్తి అయిన పదిహేను రోజుల్లో మొదటిసారిగా దర్శించిన తరువాత ఎంపిక చేసిన పొలము మొదలగు వివరములను ఫారం–1 లో నింపి రెండు ప్రతులను ముఖ్యప్రణాళికాధికారి గారికి పంపించవలయును. ఒక ప్రతిని ప్రాథమిక కార్యకర్త దగ్గర ఉంచుకొనవలయును. ప్రయోగపు పంట విత్తనము కొరకు విత్తబడినచో ప్రయోగము కొరకు ఎంపిక

చేయరాదు. అంతియే కాక చెఱకు రసము అమ్ముట కొరకు మొక్కజొన్న కండీలను కాల్చి అమ్ముట కొరకు విత్తబడినచో ప్రయోగము కొరకు ఎంపిక చేయరాదు.

**ఫారం –2:**

మడి లేక పొలంలో ఎంపికయిన ప్లాటులోని పైరు కోయు తేదీలను తగు జాగ్రత్తగా రైతుతో కలసి విచారిస్తు వుండి, కోత సమయములో వెళ్ళి ప్లాటులోని పైరును జాగ్రత్తగా తాడుతో గుర్తించుకొని కోయాలి. ఆ పైరు తనిఖీ నిమిత్తం ఎన్నికైన సంబంధిత తనిఖీ అధికారికి వారంరోజులు ముందుగా తెలియజేయాలి.

ప్లాటులోని 5X5 లేక 10X10 మీటర్లలోని పైరును తగు జాగ్రత్తగా తాడుతో వేరు చేసేటప్పుడు దళసరి గుబురు భాగం ఎటువైపు ఎక్కువ వస్తుందో గమనించాలి. కర్ణమును పొడవు, వెడల్పులను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.

కోత పూర్తయిన వెంటనే ఫారం-2లో వరి పైరు అయినచో వెంటనే నూర్చిన గింజల పచ్చితూకం, కంకుల విషయంలో అయితే కంకుల సంఖ్య మరియు పచ్చితూకాన్ని వేసి రెండు ప్రతులను ముఖ్యప్రణాళికాధికారి కార్యాలయానికి పంపి ఒక ప్రతిని తమ వద్ద వుంచుకోవాలి. ఎక్కువకోత (తీత) (పికింగ్స్) గల పైరులగు పొగాకు, ప్రత్తి, ఆముదాలు, మిరప పైర్ల విషయంలో అన్ని కోతలలోని పచ్చి తూకాలను వేసి ఫారాలను పంపించాలి.

నువ్వులు, ఉలవలు, కందులు, పెసర మరియు పైర్ల విషయంలో ఇతర పైర్ల మాదిరి కోత పూర్తికాగా ఫారం-2 పంపనవసరము లేదు. పైరు పూర్తిగా ఎండి, నూర్చుట పూర్తయిన తర్వాత గింజల తూకం కూడా ఫారం-2లో సంబంధిత గడులలో వేసి తర్వాతే ఫారం-2 లను పంపాలి. రెండు ప్లాట్ల కోతలు ఒకేసారి రావు కాబట్టి రెండు ప్లాట్ల కోత పూర్తయిన పిదప మాత్రమే ఫారం-2లను పంపాలి.

**ఫారం – 3. (ఎండబెట్టు ప్రయోగాలు చేసే పద్ధతి):-**

ఫారం-2లో నింపబడిన పచ్చితూకాల నుండి ఈక్రింది తూకపు పరిమాణాలను ఎండబెట్టుటకు తీసుకోవాలి. ఒకవేళ కావలసిన పరిమాణం కంటే తక్కువ దిగుబడి (పచ్చితూకం) వచ్చినచో మొత్తం తూకాన్ని తీసుకొని ఎండబెట్టాలి.

**ఎండబెట్టుటకు తీసుకోవలసిన పరిమాణం :**

1. వరి 1కే.జి. పచ్చి తూకం ధాన్యం
2. సజ్జ, రాగి, జొన్న, మొక్కజొన్న, కొర్ర, 2కే.జీ. ల కంకులు

3. వేరుశనగ 2కే.జీ.ల పచ్చితూకపు కాయలు.

4. ప్రొద్దు తిరుగుడు 500 గ్రాముల గింజలు

5. ఆముదము, మిరప అయితే 500 గ్రాములు ప్రతి పికింగ్ కు

6. నువ్వులు, ఉలవ, కంది, పెసర, మినుము, సోయాబీన్, శనగ, చెరకు, ప్రత్తి ఫారం-3 పంపనవసరము లేదు.

పైన చెప్పబడిన తూకాలను తీసుకొని ఒక ఖాళీ గోనెసంచిలో వేసి చివర కట్టి ఎండబెట్టి, ఎండుట పూర్తి అయినదని నిర్ధారించుకొనిన పిదప గింజలను రాల్చి వచ్చిన ఎండు తూకాన్ని ఫారం-3లో నింపి పై ఫారాల మాదిరిగానే రెండు ప్రతులను ముఖ్యప్రణాళికాధికారి గారి కార్యాలయానికి పంపి ఒక ప్రతిని తమ దగ్గర ఉంచుకోవాలి.

ప్రతి ప్రాథమిక కార్యకర్త కేటాయించిన గ్రామములలో పంటకోత ప్రయోగం మొదటిసారిగా చేసిన గ్రామములో మాత్రమే ఈ ఆరుదల ప్రయోగము చేయవలెను.

ఒకటి కంటే ఎక్కువ దింపుడులు (పికింగ్స్) వున్న పంటలకు అన్ని దింపులలోను వచ్చిన దిగుబడులను ఆరుదల ప్రయోగ ఫలితములను ఫారం-3లో నింపి రెండు ప్రతులను ముఖ్యప్రణాళికాధికారి గారికి పంపవలయును. ఒకప్రతిని ప్రాథమిక కార్యకర్త దగ్గర వుంచుకొనవలయును.

ఎండబెట్టుట మొదలుకొని ప్రతిరోజు తూకాలను నమోదు చేస్తూ, చివరి రెండు,మూడు రోజులలో తూకాలలో మార్పులేనప్పుడు అది పూర్తిగా ఎండినదని నిర్ధారించాలి. ఎండబెట్టినప్పుడు, పిల్లులు, ఎలుకలు, చీమలు, కాకులు మరి ఏ ఇతర పక్షుల వల్ల గానీ మరి ఏ ఇతర విధాలైన నష్టాలుగానీ జరగకుండా ఉండేట్లుగా జాగ్రత్త తీసుకోవాలి. ఈ జాగ్రత్తలన్ని పైర్ల విషయంలోనూ తప్పనిసరిగా తీసుకోవాలి. ఏమాత్రం అశ్రద్ధ చూపిన దిగుబడుల అంచనాలు తగ్గి ఆ మార్పు మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయికి చేరేప్పటికి అది అధికమయి లక్ష్యసిద్ధికి చేటు చేయగలదు.

**ప్రత్తి :** పైరుకు ఎండబెట్టే కార్యక్రమము లేదు. అన్ని కోత, తీత (పికింగ్స్) పూర్తయిన వెంటనే ఫారం-2 లో వేసి పంపాలి. ఆముదాలు, మిరప, ప్రత్తి తీత నుండి 500 గ్రాములను ఎండబెట్టుటకు తీసుకోవాలి. ఫారం-3 లో అన్ని తీతల పచ్చితూకం కోత/తీత వారీగానూ మరియు ప్రతి కోత నుండి ఎండబెట్టుటకు తీసుకున్న పరిమాణంగా పచ్చి పంట 500 గ్రాముల ఎండు తూకాలను కోతల వారీగా నింపి పంపాలి.

**వేరుశనగ :** ఎండబెట్టుటకు తీసుకున్న పచ్చికాయల 2 కేజీల ఎండు తూకంతో పాటుగా, ఎండిన కాయల నుండి పప్పుశాతము తెలుసుకొనుటకు గాను 1 కేజీని తీసుకొని వొలిచి విత్తనాల తూకాన్ని కూడా ఫారం-3లో సంబంధిత గడిలో విధిగా నింపాలి.

**పొగాకు :** వర్జీనియా పొగాకు బ్యానర్లలో క్యూరింగ్ చేయబడుతుంది. ప్రతికోతలో వచ్చిన పచ్చితూకం పొగాకు కాడల సంఖ్య లెక్కించి నమోదు చేసుకోవాలి. బ్యానర్లో క్యూరింగ్ కు ఉంచేటపుడు ప్రయోగపు ప్లాటులోని పొగాకును ఒక కర్రకు అల్లించి జాగ్రత్త చేయాలి. (అటువంటి కర్రకు) ఏదైనా గుర్తును కట్టాలి. క్యూరింగ్ అయిన పిదప మళ్లీ కాడల సంఖ్య మరియు ప్రతి తీత క్యూరింగ్ అయిన తర్వాత కాడల సంఖ్య తూకాన్ని సంబంధిత గడులలో వ్రాయాలి.

**మిరప :** విషయంలో కోతలు జరుగు సమయంలో పచ్చికాయకు మార్కెట్ లో గిరాకి ఉన్న ఎడల కొన్ని కోతలు కోసి కూరగాయల నిమిత్తం అమ్మటం జరుగుతుంది. అలాంటి తూకాలను కూడా నమోదు చేసుకోవాలి. ఆవిధంగా చేయగా పండించి ఎండబెట్టిన వాటినే పరిగణనకు తీసుకొన్నచో అంచనాలు తగ్గిపోతాయి. ఫారం-3లో అలాంటి తూకాలను సూచించి, పచ్చికాయలు అమ్మినందు వల్ల ఎండబెట్టుట వీలు పడలేదని రిమార్క్స (Remarks) కాలంలో వ్రాయాలి.

తూకము వేసేటప్పుడు గ్రాము వరకు తూచి హెచ్చుతగ్గులు లేకుండా జాగ్రత్త వహించాలి. లేనిచో మొత్తం దిగుబడుల మీద ఆ తప్పు ప్రతిబింబించి ప్రయోగపు లక్ష్యసిద్ధికి దెబ్బ తీయగలదు.

## పంట ఉత్పత్తి నిమిత్తం పంటకోత ప్రయోగాలు నిర్వహించు విధానం:

ఎంపికైన గ్రామంలో, ఎంపికైన పంటయొక్క ప్రయోగాలు రెండు వేర్వేరు సర్వే/సబ్ డివిజన్లలో నిర్వహించాలి. కాబట్టి ప్రాథమిక కార్యకర్తలు తమకు కేటాయింపబడిన పంట ఎంపికైన గ్రామంలో రెండు సర్వే/సబ్ డివిజన్ నెంబర్లలలో విత్తబడిందా? లేదా? అని ముందుగా నిర్ధారించుకోవాలి. దీనికై ప్రస్తుత సంవత్సరం లేదా గత సంవత్సరపు పహాణీ పరిశీలించాలి. సామాన్యంగా పంటలు విత్తుటలో అనివార్య పరిస్థితిలో తప్ప మార్పుండదు.

గ్రామంలోని రైతులను కలసి విచారించిన కూడా పంటవేసిన విషయము తెలుస్తుంది. అన్ని విచారణలు జరిపి పైరు లేదని నిర్ధారించుకొనిన పిదప ఆ మండలంలోని మరో గ్రామాన్ని ప్రయోగ నిమిత్తం ఈ సంవత్సరపు (టి.ఆర్.ఎ.ఎస్.) గ్రామాల నుండి ఎన్నుకోవాలి. ఆ గ్రామంలో కూడా కావలసిన పంట లేనపుడు మండలంలోని ఇతర గ్రామాల నుండి ఎన్నుకోవలెను. ఈ విషయాన్ని మండల తహశిల్దారు ద్వారా ముఖ్యప్రణాళికాధికారి కార్యాలయానికి తెలియజేయాలి. ఒకవేళ రెండు వేరువేరు సర్వేనెంబర్లలో పంట ఉంటే ఆ సర్వేనెంబర్లలో పంటకోత ప్రయోగాలు నిర్వహించవలెను.

## (ii) వ్యవసాయ బీమా పథకము :

తెలంగాణలో ప్రకృతి వైపరీత్యాలు, చీడలు, తెగుళ్ళు సోకడం మొదలగు వాటివల్ల పంట దిగుబడులలో నష్టాలు పొందిన ఋణగ్రహీత రైతులకు ప్రయోజనం కల్పించేందుకు **1985-86** నుండి 1999-2000 వరకు "సమగ్ర పంటల బీమా పథకాన్ని (Comprihansive Crop Insurance Scheme)" విజయవంతంగా అమలుపరచడం జరిగినది. **2000-01** రబీ పంటకాలం నుండి ఈ పథకం క్రింద ఋణాలు పొందని రైతులకు కూడా ప్రయోజనాలు కల్పిస్తూ ఒక కొత్తపథకం అంటే, జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్.ఎ.ఐ.ఎస్.) (National Agriculture Insurance Scheme) అమలులోకి వచ్చింది.

నేటి వరకు, ఒక్కొ మండలాన్నిగాని లేదా భూభౌగోళిక వరుస మండలాల గ్రూపును గాని బీమా యూనిటుగా ఏర్పాటు చేయడమవుతున్నది. అయితే రాష్ట్రంలో ఎన్.ఎ.ఐ.ఎస్. ను అమలుపరచేందుకు మండలాన్ని బదులుగా గ్రామాన్ని యూనిటుగా పరిగణనలోకి తీసుకోవలసిందిగా రైతాంగం మరియు ప్రజా ప్రతినిధుల నుండి చాలా ఒత్తిడి వున్నది.

పై పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వం ఎంపిక చేసిన **2** జిల్లాలలో అంటే మహబూబ్ నగర్ మరియు కరీంనగర్ జిల్లాలలో ఒక ప్రధాన పంటను పరిగణనలోనికి తీసుకొని, రభీ **2005** సంవత్సరానికి ప్రాతిపదికన గ్రామాన్ని బీమా యూనిటుగా తీసుకొని, 'జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని' అమలుపరచారు. ఈ పథకం అమలు కారణంగా పంటకు రక్షణ, రైతుకు భద్రత సమకూరింది. ఈ కారణంగా రెండవసారి, రభీ **2006** వ సంవత్సరంలో కూడా ఈ పథకాన్ని అవే జిల్లాల్లో ప్రభుత్వం వారు అమలు చేసియున్నారు. అదేవిధంగా మూడవసారి రభీ **2007** సంవత్సరానికి, గతంలో వున్న 2 జిల్లాలతో పాటుగా అదనంగా మెదక్ జిల్లాను కలిపి ఈ పథకాన్ని కొనసాగించారు. ఈ పథకం కారణంగా రైతులలో ఏర్పడిన నిశ్చింత వల్ల మరియు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణలోని అన్ని జిల్లాలలో (హైదరాబాద్ మినహా) ఈ పథకాన్ని **2008** నుండి **2015** రబి పంట కాలము వరకు అమలుపరిచారు.

ఈ పథకానికి బదులుగా 2016 ఖరీఫ్ నుండి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని కేంద్రప్రభుత్వం దేశమంతటా అమలు పరుచుచున్నది. ఈ పథకములో బ్యాంకుల ద్వారా ఋణము పొందిన వ్యవసాయధారులకు తప్పనిసరిగాను(compulsory) మరియు ఋణము పొందని వ్యవసాయధారులకు ఐచ్చిక (optional) గాను అమలు పరుచుచున్నారు.

ఈ పథకాన్ని రెండు విధాలుగా అమలుపరుచడం జరుగుచున్నది.

(i) గ్రామము బీమా యూనిట్ గాను.

(ii)మండల బీమా యూనిట్ గాను నిర్వహించబడుచున్నది.

## (i.a) గ్రామము బీమాయూనిట్ల (ఐ.యు) ఏర్పాటు :

జిల్లాకు ఎంపికయిన ప్రధానపంటకు, గ్రామము బీమా యూనిట్లు ఈక్రింది విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

a. ఎంపికైన పంటక్రింద 100 హెక్టార్లు గాని, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం గల ఒక గ్రామాన్ని ఒక బీమా యూనిటుగా పరిగణించవలెను.

b. గ్రామములో ఎంపిక చేసిన పంటవిస్తీర్ణం 100 హెక్టార్ల కంటె తక్కువగా ఉన్నట్లయితే, ఆ గ్రామానికి ఆనుకొని వున్న గ్రామము/గ్రామములతో కలిపి ఒక బీమా యూనిటుగా ఏర్పాటు చేయాలి. ఈ విధంగా చేస్తున్నప్పుడు, మండల సరిహద్దు లోపల భూభౌగోళిక వరుసక్రమాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి. అంటే, ఒక మండలంలోని గ్రామాన్ని మరొక మండలంలోని గ్రామంతో గ్రూపు చేయరాదు.

c. ఒక మండలం మొత్తంలో, ఎంపిక చేసిన పంటవిస్తీర్ణం 100హెక్టార్లు ఉన్నయెడల మండలాన్ని ఒక బీమాయూనిటుగా పరిగణించవలెను. మండలంలో ఎంపిక చేసిన పంటవిస్తీర్ణం 100 హెక్టార్ల కంటె తక్కువగా ఉన్నట్లయితే, వరుసగా వున్న మండలాలను కలిపి ఒక బీమాయూనిటుగా ఏర్పాటు చేయాలి.

## (i.b) నిర్వహించవలసిన పంటకోత ప్రయోగాల సంఖ్య:

a. బీమాయూనిటుగా ఒకేఒక గ్రామం అయితే, 4 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

b. బీమాయూనిటుగా 2 నుండి 5 గ్రామాలు గ్రూపుగా ఏర్పడినట్లయితే, అప్పుడునూ 4 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

c. బీమాయూనిటుగా ఒక్క మండలములోని 5 కంటే ఎక్కువ గ్రామాలు కలిపి గ్రూపుగా ఏర్పడినట్లయితే, 10 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

d. ఒక మండలమంతా ఒక్క బీమాయూనిటుగా ఏర్పడినట్లయితే, 10 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

e. ఒకటి కంటె ఎక్కువ మండలాలు బీమాయూనిటుగా ఏర్పడినట్లయితే, 16 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

## 8. పంటకోత ప్రయోగాలను (సి.సి.ఇ.లు) నిర్వహించడం :

సంబంధిత జిల్లాలోని ముఖ్యప్రణాళికాధికారి, అన్ని బీమా యూనిట్లోని ప్రతి గ్రామంలో నిర్వహించవలసిన ప్రయోగాల సంఖ్యను మరియు 4 అంకెల రేండమ్ నంబర్లను కేటాయిస్తారు.

**1వ సందర్భం:** ఒక స్వతంత్ర గ్రామం, ఒక బీమాయూనిట్ గా ఏర్పడినప్పుడు.

a) ఈ సందర్భంలో, గ్రామంలోని 4 విభిన్న సర్వేనెంబర్లలో 4 పంటకోత ప్రయోగాలను నిర్వహించవలసి ఉంటుంది.

b) ఏ ఒక్క సర్వేనెంబరులోను పంట లేనట్లయితే మండలప్రణాళిక మరియు గణాంకాధికారికి తెలియపర్చాలి. ఎంపిక చేసిన పంట, 4 కంటే తక్కువ సర్వేనెంబర్లలో మాత్రమే లభ్యంగా ఉన్నట్లయితే, ఒక సర్వేనెంబరులో వేరువేరు సబ్ డివిజను నెంబరులో ఒక ప్రయోగం కంటే ఎక్కువ ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

**2వ సందర్భం:** 2-5 గ్రామాలు కలిపి ఒక బీమాయూనిట్ గా ఏర్పడినప్పుడు.

- ఎంపిక చేసిన గ్రామములో ప్రయోగములు చేయవలెను. ఒకవేళ ఎంపిక చేసిన గ్రామములో ప్రయోగపు పంటలేనిచో మండలప్రణాళిక మరియు గణాంకాధికారి (MPSO) గారి సహాయంతో అదే బీమా యూనిటులోని మరి యొక్క గ్రామమును ఎంపికచేసి ప్రయోగము చేయవలెను.
- ఈ సందర్భంలో (MPSO) ఎంపికచేసిన పంట అధికంగా విత్తబడి ఉన్న ఏదేని రెండు గ్రామములలోని రెండేసి విభిన్న సర్వే/సబ్ డివిజను నంబర్లలో కనీసం 2 ప్రయోగాలకు తక్కువ కాకుండా, దామాషా (Propotinatly) ప్రాతిపదికపై ప్రయోగాలను పంపిణీ చేసే ముందు ఆ సంవత్సరంలో (TRAS) గ్రామాలకు ప్రాదాన్యత ఇవ్వాలి అంటే పంటఉత్పత్తి మరియు బీమా నిమిత్తము ఒకే పంటకోత ప్రయోగాలు చేయాలి (Single Series) పద్దతిని అనుసరించాలి. ఆ యూనిట్లోని గ్రామాలలో మొత్తం 4 పంటకోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

**3వ సందర్భం :** 5 గ్రామాల కంటే ఎక్కువ గ్రామాలు కలిపి ఒక బీమా యూనిట్ గా ఏర్పడినప్పుడు.

- ఈ సందర్భంలో పంట లభ్యంగా ఉన్న గ్రామాలలోని రెండేసి విభిన్న సర్వే/సబ్ డివిజను నెంబర్లలో కనీసం 2 ప్రయోగాలకు తక్కువ కాకుండా, పంట పండించిన విస్తీర్ణం ఆధారంగా,

దామాషా ప్రాతిపదికపై ప్రయోగాలను పంపిణీ చేసి, ఆ యూనిట్లోని గ్రామాలలో మొత్తం 10 పంటకోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది. ఈ పంటకోత ప్రయోగాలు ఆ సంవత్సరంలోని (TRAS) ప్రాధాన్యత ఇవ్వాలి. అంటే పంట ఉత్పత్తి మరియు బీమా నిమిత్తము ఒకే పంటకోత ప్రయోగాలు చేయాలి (Single Series) పద్ధతిని అనుసరించాలి.

**4వ సందర్భం:** మొత్తం మండలం ఒక బీమాయూనిట్ గా ఏర్పడినప్పుడు.

- ఈ సందర్భంలో కూడా పంట లభ్యంగా ఉన్న ప్రతి గ్రామంలోని రెండు విభిన్న సర్వే/సబ్ డివిజను నంబర్లలో కనీసం 2 ప్రయోగాలకు తక్కువ కాకుండా, పంట పండించిన విస్తీర్ణం ఆధారంగా, దామాషా ప్రాతిపదికపై ప్రయోగాలను పంపిణీ చేసి, ఆ యూనిట్లోని గ్రామాలలో మొత్తం 10 పంటకోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది. ఆ సంవత్సరంలో (TRAS) గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అంటే పంటఉత్పత్తి మరియు బీమా నిమిత్తము ఒకే పంటకోత ప్రయోగాలు చేయాలి (Single Series) పద్ధతిని అనుసరించాలి.

**5వ సందర్భం:** కొన్ని మండలాల సమూహం ఒక బీమాయూనిట్ గా ఏర్పడినప్పుడు.

- ఈ సందర్భంలో, సాధారణ పంట అంచనా సర్వేలలో జరుగుతున్న విధంగా 16 పంటకోత ప్రయోగాలను నిర్వహించవలసి వుంటుంది.

### (ii.a) మండల యూనిటు (యం.యు) ఏర్పాటు :

జిల్లాలో ఎంపికయిన 1000 హెక్టారులు/అంతకుమించి విస్తీర్ణము కలిగిన ప్రధాన పంటలకు, మండల భీమాయూనిట్లను ఈ క్రిందివిధంగా ఏర్పాటు చేయడం జరిగినది.

a) ఎంపికయిన పంట క్రింద 1000 హెక్టార్లు ఏరియా విస్తీర్ణం గల మండలాన్ని ఒక భీమా యూనిట్ గా పరిగణించవలెను.

b) మండలములో ఎంపిక చేసిన పంట విస్తీర్ణం 1000 హెక్టార్స్ కంటే తక్కువగా ఉన్నట్లయితే, ఆ మండలానికి ఆనుకొని ఉన్న మండలము/మండలములతో కలిపి (మండల సముధాయము)ను ఒక భీమా యూనిట్ గా ఏర్పాటు చేయాలి.

c) మండలముల సముదాయముతో కలిపి ఎంపిక చేసిన పంట విస్తీర్ణం 1000 హెక్టార్లకు తక్కువగా ఉన్న యెడల జిల్లా మొత్తమును ఒక భీమా యూనిట్ గా పరిగణించవలెను.

### (ii.b) మండల భీమా యూనిట్ గా నిర్వహించవలసిన పంటకోత ప్రయోగాల సంఖ్య :

a) భీమా యూనిట్ గా ఒక మండలము అయితే 12 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

b) భీమా యూనిట్ గా మండలాల సముదాయముతో ఏర్పడినట్లయితే 18 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

c) జిల్లా మొత్తం ఒక భీమా యూనిట్ గా ఏర్పడినట్లయితే 26 పంటకోత ప్రయోగాలను నిర్వహించాలి.

## మండలములో పంటకోత ప్రయోగాలను (సి.సి.ఇ)లు నిర్వహించడం :

జిల్లాలోని ముఖ్య ప్రణాళిక అధికార్లకు అన్ని ప్రధానమైన పంటల భీమా యూనిట్లోని మండలములో నిర్వహించవలసిన ప్రయోగాల సంఖ్యను మరియు 4 అంకెల రేండమ్ నంబర్లను కేటాయిస్తారు. పైన పేర్కొనబడిన ఎ, బి, సి ల ప్రకారంగా ఏర్పాటు అయిన భీమా యూనిట్లకు సంబంధించిన గ్రామములో 2 విబిన్న సర్వే నెంబర్లలో 2 పంటకోత ప్రయోగాలను నిర్వహించవలసి ఉంటుంది.

## కరువు మండలాల గుర్తింపు కొరకు :

ఎంపిక కాబడిన గ్రామంలో ప్రధాన పంటలపై ప్రతి పంటకు నాలుగు పంటకోత ప్రయోగాలు నిర్వహించవలెను. ఈ ప్రయోగాలు నిర్వహించుటకు, ఈ క్రింద ఇవ్వబడిన విధానము ఉపయోగించవలెను.

1) ప్రతి గ్రామంలో 4 వేర్వేరు సర్వే/సబ్ డివిజను నంబర్లు ఎంపిక చేయవలెను. ఆ గ్రామంలో 4 వేర్వేరు సర్వే నంబర్లలో కావలసిన పంట ఉన్నదా, లేదా ముందుగా నిర్ణయించుకోవలెను. ఒకవేళ ఎంపికైన గ్రామాలలో 4 వేర్వేరు సర్వేనంబర్లలో పంట లేకుంటే ఆ గ్రామాన్ని తిరస్కరించి వేరే ఎంపిక కాని గ్రామాన్ని తీసుకొనవలెను. దీనికి (MPSO) సహాయము తీసుకోవలెను.
2) ఎంపిక చేసిన 4 సర్వే/సబ్ డివిజను నంబర్లలో ప్రతి సర్వే/సబ్ డివిజను నంబరుకు ఒక క్షేత్రం ఎంపిక చేయవలెను.
3) ప్రతి ఎంపికయిన క్షేత్రంలో ప్లాటు ఎంపిక చేయవలెను.
4) ఎంపికయిన ప్లాట్లలో పంటకోత ప్రయోగం నిర్వహించవలెను.
5) ఈ పంటకోత ప్రయోగాలు VRO నిర్వహించెదరు.
6) మండల రెవిన్యూ అధికారులు మరియు ప్రణాళిక మరియు గణాంక అధికారులు పర్యవేక్షించెదరు.

## సర్వే నెంబరు ఎంపిక :

ఎంపికైన గ్రామాలలో రెండు వేరువేరు సర్వేనెంబరుతో ప్రయోగాలు నిర్వహించవలసి ఉంటుంది ఆ రెండు సర్వేనెంబర్ల ఎంపిక కొరకు, జిల్లా ముఖ్యప్రణాళికాధికారి ప్రతి గ్రామానికి రెండు వేర్వేరు నాలుగు అంకెలు గల రాండమ్ నంబర్లు కేటాయిస్తారు, గ్రామంలోని అత్యధిక సర్వే నంబరును బట్టి, కావలసిన సర్వే నంబర్లను ఈక్రింది విధముగా ఎంపిక చేయడం జరుగుతుంది.

1) కేటాయించబడిన రాండమ్ నంబరు అత్యధిక సర్వేనెంబరు కంటే తక్కువ ఉన్నట్లైతే లేదా సమానంగా ఉన్నట్లయితే, రాండమ్ నంబర్లకు తత్సమానమైన సర్వే నంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది.
2) కేటాయించిన రాండమ్ నంబరు అత్యధిక సర్వేనంబరు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, అత్యధిక సర్వే నంబరుతో రాండమ్ నంబరును భాగించగా వచ్చిన శేషానికి, తత్సమానమైన సర్వేనంబరును ఎంపిక చేసుకోవాలి. శేషం '0' వచ్చినట్లైతే, అత్యధిక సర్వే నంబరును ఎంపిక చేసుకోవలసి ఉంటుంది.
3) ఎంపిక చేసిన సర్వే నంబరులో పంటలేనట్లైతే, ఎంపిక పంటను పండిస్తున్న తరువాత సర్వే నంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది. ఈ ప్రక్రియలో కూడా, ప్రయోగాత్మక పంటపొలం లభ్యం కాకుండా అత్యధిక సర్వేనంబరు వచ్చినట్లయితే, సర్వేనంబరు 1తో కొనసాగిస్తూ, ఎంపికైన, పంట వున్న సర్వే నంబరును మీరు పొందేవరకు ముందుకు సాగాలి.
4) రెండు లేదా అంతకు మించిన రాండమ్ నంబర్లు ఒకే సర్వేనంబరు ఎంపికకు దారి తీసినట్లైతే, ఆవిధంగా పొందిన మొదటి సర్వేనంబరును మొదటి ప్రయోగం నిమిత్తం ఎంపిక చేయవలసి ఉంటుంది. ఆ తర్వాతి సర్వేనంబరును తరువాతి ప్రయోగాలకు ఎంపిక చేయవలసి ఉంటుంది.

## వ్యవసాయ భీమా పధకము అమలుకై సర్వే నంబరు ఎంపిక :

ప్రతి ప్రయోగాన్ని నిర్వహించడం కోసం, నాలుగు అంకెలు గల రాండమ్ నంబరును కేటాయించడమవుతుంది. గ్రామంలోని అత్యధిక సర్వేనంబరును బట్టి, సర్వే నంబరును ఈక్రింది విధంగా ఎంపిక చేయవలసి ఉంటుంది. సర్వేనెంబరు ఎంపిక విషయములో ఎలాంటి భేదం లేదు, కేవలం ప్రయోగాల సంఖ్యలో మాత్రమే తేడా ఉంటుంది.

**ఉదాహరణ :**

అత్యధిక సర్వే నంబరు 220

| | ప్రయోగం 1 | ప్రయోగం 2 | ప్రయోగం 3 | ప్రయోగం 4 |
|---|---|---|---|---|
| కేటాయించిన రాండమ్ నంబరు | 0440 | 0203 | 0880 | 4836 |

**ప్రయోగం 1**

220) 440 (2
440
---------
శేషం 0 అత్యధిక సర్వే నంబరును అనగా 220 ను ఎంపిక చేయండి
--------

**ప్రయోగం 2** అత్యధిక సర్వే నంబరు (220) కంటే 203 తక్కువ, అందువల్ల 203 సర్వే నంబరును ఎంపిక చేయడమయినది.

**ప్రయోగం 3**

220) 880 (4
880
---------
శేషం 0
---------

అత్యధిక సర్వే నంబరును అనగా 220 ను ఎంపిక చేయండి, అయితే మొదటి ప్రయోగం నిమిత్తం సర్వే నంబరు 220 ఇదివరకే ఎంపిక చేయడమైనది. అందువల్ల 1వ సర్వే నంబరును ఎంపిక చేయండి.

సర్వే నంబరు 1లో పంట లేనట్లయితే, ప్రయోగాత్మక పంటను పండిస్తున్న తర్వాతి సర్వే నంబరును ఎంపిక చేయాలి.

**ప్రయోగం 4**

220) 4836 (21
440
----------
436
220
---------
శేషం 216 అందువల్ల ఎంపిక చేసిన సర్వేనంబరు 216. సర్వేనంబరు 216 లో పంట
---------
లేనట్లయితే ప్రయోగాత్మక పంటను పండిస్తున్న తర్వాతి సర్వే నంబరును ఎంపిక చేయండి.

## సబ్ డివిజన్ – నంబరు ఎంపిక :

ఎంపిక కాబడిన సర్వేనంబరులో సబ్-డివిజన్లు లేనపుడు సర్వే నంబరును ప్రయోగం చేయుటకు ఎంపిక చేసుకోవచ్చును.

ఎంపిక చేసిన సర్వే నంబరును సబ్ డివిజన్లుగా విభజించి ఉన్నట్లయితే, ఒక ప్రయోగం నిమిత్తం ఒకే ఒక సబ్ డివిజను నంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది.

ఎంపికయిన సర్వేనంబరు, సంఖ్యాపరంగా దానిలోని సబ్ డివిజన్ల నంబరు కంటే తక్కువగా లేదా సమానంగా ఉన్నట్లయితే, ప్రయోగాన్ని నిర్వహించడంకోసం ఎంపికయిన సర్వే నంబరుకు తత్సమానమైన అదే సబ్ డివిజను నంబరును ఎంపిక చేయవలసి ఉంటుంది.

ఎంపికయిన సర్వేనంబరు సబ్ డివిజన్ల నంబరు కంటే ఎక్కువగా ఉన్నట్లయితే, సర్వే నంబరును సబ్ డివిజన్ల నంబరుతో భాగించాలి. శేషానికి తత్సమానమైన సబ్ డివిజను నంబరును ఎంపిక చేయాలి.

**శేషం సున్న (0) వచ్చినట్లయితే, అత్యధిక సబ్ డివిజను నంబరును** ఎంపిక చేయవలసి ఉంటుంది.

**ఉదాహరణ :**

| | ప్రయోగం 1 | ప్రయోగం 2 |
|---|---|---|
| ఎంపిక చేసిన సర్వే నంబరులోని | 45 | 6 |
| సబ్ డివిజన్లు | 4- (45/1, 45/2, 45/3, 45/4) | 8-(6/1, 6/2A, 6/2B, 6/2C, 6/3, 6/4, 6/5, 6/6) |

**ప్రయోగం 1**

```
        4) 45 (11
           44
          --------
శేషం        1
          --------
```

అందువల్ల, ఎంపిక చేసిన సబ్-డివిజను నంబరు 45/1 అవుతుంది. 45/1 లో పంట లేనట్లయితే, ప్రయోగాత్మక పంట పండిస్తున్న తరువాత సబ్-డివిజను నంబరును ఎంపిక చేయాలి.

### ప్రయోగం 2 :

సబ్-డివిజను నంబరు అనగా 8 కంటే సర్వేనంబరు 6 తక్కువగా ఉంది. అందువల్ల 6 వ సబ్-డివిజను నంబరు అనగా 6/4 ను ఎంపిక చేయాలి.

## పొలములో మడి (క్షేత్రం) ఎంపిక :

ఎంపిక చేసిన సర్వే/సబ్-డివిజను నంబరులో ప్రయోగ పంట పండిస్తున్నట్లయితే ఒకటి కంటే ఎక్కువ మడులు ఉన్నట్లయితే, నైరుతి మూలకు సమీపంలో ఉన్న మడిని ఎంపిక చేయవలసి ఉంటుంది.

## మడి లేక పొలము తిరస్కరించుటకు కారణములు :

1. ఎంపికచేసిన మడి ప్రయోగాత్మక ప్లాటు వసతిని కల్పించడానికి వీలుకాని సందర్భములో, అపుడు ఎంపికచేసిన మడిని నిరాకరించి, దానికి కుడివైపున గల మడిని ఎంపిక చేయవలసి ఉంటుంది. అదికూడా (ప్లాటుకు) వసతిని కల్పించలేక పోయినట్లయితే, ప్రయోగాత్మక ప్లాటుకు వసతిని కల్పించి మడి వచ్చేంత వరకు గడియారం తిరుగు వ్యతిరేకదిశలో ముందుకుసాగాలి.

మడి/పొలము అనగా (1) గట్లచే వేరు చేయబడి వుండుట, (2) ప్రయోగానికి ఎన్నిక కాబడిన పైర్లు లేదా వేరే ఇతర పైరుచే వేరు చేయబడి వుండుట, (3) పైర్లు చేయబడిన దిక్కులచే వేరు చేయబడి వుండుట, (4) అదే పైరులో వాడిన విత్తనాల బట్టి కూడా మడిని/పొలాన్ని వేరుగా గుర్తించాలి.

**ఉదా:** ఒక చేను, పొలం లేక మడిలో ఒక పైరు కొంత వరకు తూర్పు నుండి పడమరకు విత్తబడి తర్వాత ఉత్తరం నుండి దక్షిణానికి కూడా విత్తబడి ఉంటుంది. వాటిని కూడా వేర్వేరు పొలంగా/మడులుగా పరిగణించాలి. ఈవిధంగా విత్తుట భూమి కోతను అదుపు చేయుటకు ఈ పద్ధతి చాలా అరుదుగా ఉంటుంది.

1. నిర్ణయింపబడిన సర్వే సబ్-డివిజన్, మడి/పొలం, ఒక రైతు క్రింద వుండి, వేర్వేరు సర్వే సబ్–డివిజనులు కూడా కలుపబడి మధ్య గట్లు లేకుండా ఉండటం జరుగుతుంది. ఈ సంధర్భములో సదరు మడి/పొలమును(AMALAGAMATED FIELD)గా భావించి సదరు విషయమును విపులంగా ఫారం–1 నందు నమోదు చేయవలెను. అంతేగాని ఆ పొలం/మడులను తిరస్కరించకూడదు. ఈ విషయాన్ని ఫారం-I లో తెలియచేయాలి. మడి/పొలంను ఎంపికకు ఆ సర్వే నంబరు భూమి యొక్క నైరుతి దిశను ముందుగా గుర్తించాలి. నైరుతి మూలకు దగ్గరలో ఉన్న మడి/పొలాన్ని ఎంపిక చేయాలి. రెండు మడులు/పొలాలు నైరుతి దిశకు సమాన దూరంలో ఉన్న యెడల దక్షిణపు వైపున ఉన్న మడి/పొలాన్ని ఎంపిక చేయాలి.

**2.** ఒక రైతు యొక్క మొత్తం భూమిలో గల మడులు/పొలంలో నైరుతిమూల ఉన్న మడి/పొలం ఖాళీగా ఉండవచ్చును. అలాంటపుడు పై సూచనను పాటించాలి. ఈవిధంగా ఎంపికైన మడి/పొలం ప్రయోగం చేయుటకు తగు ప్లాటు పరిమాణమును ఇముడ్చుకొనదగినట్లే ఉండాలి. ఇముడ్చుకోలేని వాటిని తిరస్కరించాలి.

**3.** ప్రయోగపు పంట విత్తనము కొరకు విత్తబడినచో ప్రయోగము కొరకు ఎంపిక చేయరాదు. అంతేకాక చెఱకు రసము అమ్ముట కొరకు మొక్కజొన్న కండీలను కాల్చి అమ్ముట కొరకు విత్తబడినచో ప్రయోగము కొరకు ఎంపిక చేయరాదు.

4. ఎంపికైన సర్వే నంబరులో పూర్తిగా పశుగ్రాసానికై విత్తబడినచో ఆ సర్వేనంబరు భూమిని పరిగణనలోనికి తీసుకోరాదు. దానికి బదులుగా మరో సర్వేనంబరు భూమిని ఎంపిక చేయాలి. అంతేగాని విత్తనం మొలకెత్తక పోయినా, పశువులు మేసినా, పంటలు ఎండిపోయినా,(పహానీ)లో నమోదు చేసినచో అలాంటి పొలం/మడులను పరిగణనలోకి తీసుకోవాలి. అలాంటి పరిస్థితులలో దిగుబడిలేదని నిర్ధారించాలి. ప్రయోగానికి ముందుగానే పంట కోయబడినా, పంట పెరుగుదల సరిగాలేకున్నా, ఆ పొలం/మడి ప్రత్యామ్నాయంగా మరో పొలం/మడిని ఎంపిక చేయరాదు. అలాంటి సందర్భములో ప్రయోగము జరగలేదని నమోదు చేయాలి.

## ప్లాటు ఎంపిక :

పైవిధంగా ఎంపికైన మడి/పొలంలో ప్రయోగానికి కావలసిన ప్లాటు పరిమాణాలను పంటను బట్టి నిర్ణయించడం జరుగుతుంది. ప్రయోగం చేయవలసిన వివిధ పైర్లకు కావలసిన ప్లాటు పరిమాణాలు ముందు 7వ పేజిలో తెలుపబడినవది. ప్లాటు ఎంపికకు రెండు యాదృచ్ఛిక సంఖ్యలను పొడవు వెడల్పుల నిమిత్తం ఉపయోగించాలి. ఎంపికైన మడి/పొలం యొక్క నైరుతిమూలను ముందుగా గుర్తించాలి. దాని ఆకారం వంకరగా కానీ, త్రిభుజాకారంగా కానీ, వృత్తాకారంగా కాని ఉన్నను ఉహాత్మకంగా ఒక చతురస్రంగా కానీ, దీర్ఘచతురస్రంగా కానీ చేసుకొని నైరుతి దిశను గుర్తించాలి.

ప్లాటును గుర్తించుటకు నైరుతిదిశ నుండి తూర్పునకు, ఉత్తరమునకు అంచులవెంట అడుగులు వేస్తూ నడిచి వాటి సహాయంతో ప్లాటును గుర్తించాలి. నడిచిన మొత్తం అంగలు నుండి 5X5 మీటర్ల ప్లాటు అయితే 7 అడుగులు ,10X10 మీటర్ల ప్లాటు అయితే 13 అడుగులు 2X2 మీటర్ల ప్లాటు అయిన 3 అంగలు చొప్పున, రెండు వైపుల వచ్చిన అంగలు కొలతలను తీసివేసి మిగిలిన అంగలు మొత్తానికి కేటాయింపబడిన 1,2,3 అంకెల యాదృచ్ఛిక సంఖ్యలు (రేండం నెంబర్లు) పట్టికలోని వరుసలను కేటాయించిన (కాలమ్) చూసి మిగిలిన మొత్తం అంగలు

సమానమైన సంఖ్యగానీ అంతకంటే తక్కువ సంఖ్య గానీ తీసుకోవాలి. ముందుగా పొడవుకు తర్వాత వెడల్పునకు రాండమ్ పుస్తంకంలోని కాలమ్ లను చూడాలి.

ఉదా: జొన్న పైరుపై ప్రయోగం అనుకుందాం. ప్లాటు పరిమాణం 5X5 మీటర్లు. ఎంపికైన మడి/పొలం నైరుతి దిక్కు నుండి తూర్పుగా '90' అడుగులు ఉత్తరపు దిక్కుగా 120 అడుగు అనుకుందాం.




120-7=113 ( మూడు డిజిట్లు)

90-7=83 (రెండు డిజిట్లు)

మీకు కేటాయించిన రాండమ్ సెంబర్ల పుస్తకంలో ముందు పొడవునకు అనగా 113 అడుగులకు మూడు డిజిట్లను చూడగా 113 కానీ, అంతకు తక్కువ సంఖ్య కానీ మొదట ఏదివచ్చునో దానిని తీసుకోవాలి. తర్వాత 83 రెండు డిజిట్లు సంఖ్య కాబట్టి దానికి సంబంధించి కేటాయించిన కాలమ్ ను చూసి వెడల్పునకు కావలసిన సంఖ్యను నిర్ధారించుకోవాలి. 113 నకు 010,83 నకు 83 సంఖ్యను వచ్చాయనుకుందాం.

మడి/పొలానికి నైరుతి దిక్కు యింతకు ముందే గుర్తింపబడినది. ఆ నైరుతి దిక్కునుండి తూర్పునకు 83 అంగలు నడచి ఆ బిందువునుండి పైరు లోపలికి 10 అంగలు నడచి అక్కడ గుర్తును వుంచాలి. అదే ప్లాటు యొక్క నైరుతిదిక్కు.

ప్లాటు యొక్క గుర్తింపబడిన నైరుతిదిక్కు నుండి మీకు సరఫరా చేయబడిన టేపు సహాయముతో తూర్పుకు 5 మీటర్లు ఉత్తరానికి 5 మీటర్లు వుంచి కర్ణము 7.07 మీటర్లుగా వుండేట్లు చూడాలి అపుడు త్రిభుజం ఏర్పడుతుంది. నైరుతిదిశన వుంచబడిన టేపు మూలను ఎదురుగా వున్న దిశన వుంచితే ఆ దిక్కు ఈశాన్యం. అపుడు మనకు కావలసిన చతురస్త్రం ఏర్పడుతుంది. కర్ణము కొలతలు సరిచూడని యెడల ప్లాటు వైశాల్యంలో హెచ్చుతగ్గులు కలిగి దాని ప్రభావము దిగుబడుల పై కనిపించును.

- పొడవు, వెడల్పుల నుండి 2X2 మీటర్ల పరిమాణం ప్లాటుకు 3 అంగలు చొప్పున, 5X5 మీటర్ల పరిమాణంను ప్లాటుకు 7 అడుగులు చొప్పున 10X10 మీటర్ల పరిమాణం ప్లాటుకు 13 అడుగుల చొప్పున తీసివేయడం వలన మనం మార్కు చేయబోయే ప్లాటు మడి హద్దులను దాటిపోకుండా వుంటుంది. మరియు 5X5 మీటర్ల పరిమాణంను ప్లాటుకు కర్ణము

7.07 చొప్పున 10X10 మీటర్ల పరిమాణం ప్లాటుకు కర్ణము 14.14 ఉన్నదా లేదా అని సరి చూసుకోవలెను.

- ప్లాటు యొక్క నాలుగు మూలలు నిర్ధారించిన పిదప కర్ణమును, పొడవు, వెడల్పు మరియొక మారు సరిచూసి నాలుగు మూలల చుట్టూ ఒక త్రాడు కట్టాలి. త్రాడు అంచుల వద్దనున్న మొక్కల మొదళ్ళు ఎక్కువ భాగం త్రాడుకు లోపలివైపు వున్నచో ఆ మొక్కలను లోపలికి వేసి, తక్కువ భాగం ఉన్న మొక్కలను త్రాడు వెలుపలికి వేయాలి. త్రాడు లోపల వున్న మొక్కల నుండి మాత్రమే పంటలను ఏరుటకు/కోయుట చేయాలి.

మడిని ఎంపిక చేసిన తరువాత, పొలం పొడవు, వెడల్పులను స్టెప్ లలో (అడుగులలో) కొలతలు తీసుకోవలసి వుంటుంది. పొడవు, వెడల్పుల రెండింటి నుండి 7స్టెప్ లు (5మీ.X5మీ. ప్లాటు విషయంలో) తగ్గించాలి. ప్రయోగాత్మక ప్లాటు నైరుతిమూలను నిర్ణయించడం కోసం మండలానికి కేటాయించిన రాండమ్ కాలంలను కన్సల్టింగు చేయడం ద్వారా 7స్టెప్ లను తగ్గించిన తర్వాత వచ్చిన స్టెప్ ల నెంబరు కంటే తక్కువగా లేదా సమానంగా ఉన్నటువంటి పొడవుకు ఒకటి, వెడల్పుకు మరొకటి వంతున ఒక జత రాండమ్ సంఖ్యలను ఎంపిక చేయండి.

ప్లాటు నైరుతిమూలను ఎంపిక చేసిన తర్వాత, నిర్ధిష్టమైన సైజు గల సమచతురస్రం ప్లాటును ఏర్పాటు చేస్తూ క్రమానుసారంగా 7.07 మీ. కర్ణంను సక్రమంగా తనిఖీ చేయడం ద్వారా 5X5 మీ. సైజు గల ప్లాటును మార్కు చేయాలి.



ఎబిసిడి పొలం

ఎబి = సిడి = 80 స్టెప్ లు

బిసి = ఎడి = 45 స్టెప్ లు

పొలం నైరుతి మూల ‘ఎ’ అయి ఉంది.

ఎఒ = 64 స్టెప్ లు

ఒపి = 23 స్టెప్ లు

ప్లాటు నైరుతి మూల ‘పి’ అయి ఉంది.

ప్రయోగాత్మక ప్లాటు పి, క్యూ, ఆర్, ఎస్, అయి ఉంది.

పి అర్ = 7.07 మీ

క్యూ ఎస్ = 7.07 మీ

## ప్లాటు గుర్తింపులో గమనించవలసినవి :

కర్ణము కొలతలు సరిచూడని యెడల ప్లాటు వైశాల్యంలో హెచ్చుతగ్గులు కలిగి దాని ప్రభావము దిగుబడులపై కనిపించును. పొడవు వెడల్పుల నుండి 5X5 మీటర్ల పరిమాణం ప్లాటులో 7 అంగలు, 10X10 మీటర్ల పరిమాణంలో 13 తీసివేయుట వల్ల మనం నిర్ణయించి తీసుకోబోయే ప్లాటు మడి/పొలం హద్దులను దాటి పోకుండా వుంటుంది.

**ఉదా:** పై పొలం వెడల్పు 90 అడుగుల నుండి 7 అంగలు తీసివేయకున్న రాండమ్ కాలములను చూసినపుడు 86 సంఖ్య వచ్చిందనుకుందాం. అపుడు 86 నుండి 5 మీటర్లు పొడవు కలిపిన 91 వచ్చును. అంటే మనకున్న 90 అడుగులు హద్దు దాటిపోయింది. అందుకోసం ఈ తీసివేత విధిగా చేయాలి.

## మిశ్రమ పైర్లు :

కొన్ని జిల్లాలలో మిశ్రమపైర్లు ఉంటాయి. సజ్జ, జొన్న, పెసర, కొర్ర, వేరుశనగ మొదలుగునవి. ప్రయోగం చేయవలసిన పైరు మిశ్రమమైనపుడు 10 శాతం కన్న ఎక్కువ మిశ్రమమై ఉండాలి.

## మిశ్రమాలు రెండు రకాలు:

విత్తనాలను మిశ్రమంచేసి విత్తుట. ఒక ఎకరపు పొలంలో ఏ విత్తనం ఎంత తూకం, పరిమాణంలో వాడబడినదో పైరును చూసి లేదా రైతునడిగి తెలుసుకోవాలి. అదేవిధంగా మిశ్రమంలో

వాడిన పైరు విత్తనం ఒక ఎకరంలో పూర్తి పైరుగా విత్తుటకు ఎంత కావాలో తెలుసుకొని వాటి శాతం నిర్ణయించి ప్రయోగాన్ని నిర్వహించవచ్చును. సాళ్ళ మిశ్రమాలను ప్రయోగపు పైరు పూర్తిగా

సాళ్ళలోని వేసిన సాలుసాలుకూ మధ్య ఎంత దూరం ఉంటుందో సాగుదారు నుండి గానీ లేక ఏ ఇతర తెలిసిన సాగుదార్ల నుండి గానీ తెలిసికొని సంబంధిత గడిలో వ్రాయాలి. ఈ విషయాన్ని ఫారమ్ 1 లో సంబంధిత గడిలో వ్రాయాలి.

పై మిశ్రమ పద్ధతిలో (అడుగులు) ప్రకారం ప్లాటును ఎంపిక చేసుకోవాలి.

**సాళ్ళ పద్ధతి :**

దీనిలో రెండు విధానాలున్నాయి.(1) ఒకవైపు సాలుగా చేయుట.(2) రెండు వైపులా సాళ్ళుగా వేయుట.

**ఒక వైపులో సాళ్ళుగా వేయుట :**

సామాన్యంగా కొన్ని జిల్లాలలో ప్రత్తి, ఆముదాలు, ఒకవైపు సాలుగా పైరు వేస్తారు. ప్రయోగాలలో సాళ్ళు వేసిన వైపు మొత్తం సాళ్ళ సంఖ్యను లెక్కకట్టి, మొత్తం సాళ్ళ నుండి ఆ ప్రయోగ ప్లాటు పరిమాణము 5X5 మీటర్లయిన ఎడల 5 మీటర్లలో ఎన్ని సాళ్ళు కలవో, సరాసరి కనుక్కొని (అనగా 3 చోట్ల 5 మీటర్లలో ఎన్ని సాళ్ళు కలవో సరాసరి కనుక్కోవాలి.) ఆ సాళ్ళ సంఖ్యను మొత్తం సాళ్ళ సంఖ్య నుండి తీసివేసి ఒకటిని కలిపి రాండమ్ పుస్తకములోని సంబంధిత కాలమును చూసి రాండమ్ సాలును నిర్ణయించాలి. రెండవ వైపు 'అడుగుల' పద్ధతిని పాటించాలి. అన్ని సాళ్ళలోను పెద్ద సాలును మాత్రమే అడుగులతో కొలిచి పొడవుగాను, సాళ్ళు వేసిన ప్రక్కని వెడల్పుగాను పరిగణించాలి.

ఒకవేళ సాలు పొడవు కంటే రెండవ ప్రక్క ఎక్కువ పొడవుగా ఉన్ననూ పొడవైన సాలునే పొడవుగా నిర్ధారించాలి. ఆయా ప్లాట్లు వాటి వివిధ పరిమాణాలను బట్టి 'అడుగులను' తీసివేయుట జరగాలి. ప్లాటు నిర్ణయించేటపుడు సాళ్ళ వెంట (పొడవు) 5 మీటర్లు వుండేటట్లు రెండవ వైపున 5 మీటర్లలో, ఎన్ని సరాసరి సాళ్ళు వచ్చినవో అన్ని సాళ్ళు వుండేటట్లు లెక్కించి వెడల్పును టేపు సహాయంతో ప్లాటును క్రింది విధంగా నిర్ణయించాలి. సాళ్ళ పద్ధతిలో కర్ణము పొడవు 7.07 మీటర్లు వుండవలసిన అవసరం లేదు. రేండం సంఖ్య ఆధారంగా వచ్చిన సాలు ప్లాటులో వుండేటట్లు చూడాలి.




ABCD = ఎన్నుకొనబడిన మడి

EF = రాండమ్ సాలు

PQRS = గుర్తించబడిన ప్లాటు

## రెండు వైపులా సాళ్లు వేయుట :

కొన్ని జిల్లాలలో ముఖ్యంగా పొగాకు పైరు రెండు వైపులా సాళ్లుగా సాగు చేస్తుంటారు. అటువంటి పరిస్థితిలో రెండు ప్రక్కల గల సాళ్ళను లెక్కగట్టి అందులో నుండి ప్లాటు పరిమాణమైన 5 మీటర్లలో గల సరాసరి (మూడు చోట్ల సాళ్లు లెక్కించి సరాసరి కనుక్కోవాలి). సాళ్ల సంఖ్యలో తీసివేసి 1ని కలిపి రాండమ్ పుస్తకములోని కేటాయించిన కాలంలను చూసి ప్లాటును నైరుతిమూలలో నిర్ణయించాలి. సాళ్లు విషయంలో రాండమ్ పట్టిక చూసినపుడు 0,00,000లో వచ్చినచో వాటిని నిరాకరించాలి. అడుగుల విషయంలో నిరాకరించరాదు (ఈ విషయంలో టేపు ఉపయోగించనవసరం లేదు). 5 లేక 10 మీటర్ల ప్లాటు పరిమాణాన్ని బట్టిలో గల సరాసరి సాళ్లు ఉండేటట్లుగా ప్లాటు నైరుతి దిక్కు నుండి రెండువైపులా లెక్కించుకొని నిర్ణయించుకోవచ్చును. రాండమ్ సంఖ్య ఆధారముగా వచ్చిన సాళ్లు రెండు దిక్కులలోనూ, ప్లాటులో వుండేటట్లు చూడాలి. కర్ణము పొడవు చూడవలసిన పనిలేదు.

**ఉదా:** రాండమ్ సంఖ్య పుస్తకంలో సంబంధిత కాలంను చూడగా 6 సంఖ్య వచ్చిందనుకొందాము. సరాసరి సాళ్లసంఖ్య 9 అనుకొందాము. అప్పుడు 5,6 సాళ్ల మధ్య బిందువును గుర్తించి, 6వ సాలు నుండి (అనగా 6వ సాలును కూడా కలుపుకొని) 9 సాళ్లు కలుపగా 14వ సాలు వస్తుంది. అప్పుడు

14,15 సాళ్ల మధ్య బిందువును గుర్తించాలి. మనకు వచ్చిన మొదటి, ఆఖరి సాళ్లు మన ప్రయోగపు ప్లాటులో వుండాలి. ఇదే విధంగా రెండవ ప్రక్కన కూడా చూడాలి.

**సూచనలు :**

- అడుగుల పద్ధతి గానీ, సాళ్ల పద్ధతి గానీ రాండమ్ అంకెల పుస్తకంలోని కాలమ్ ల ప్రకారం ప్లాటు నిర్ణయించుకొనేటప్పుడు ప్లాటు పరిమాణం ఇమిడేటట్లుగా వుండాలి.
- కొన్ని పరిస్థితుల్లో ఎన్నిక కాబడిన ప్లాటులో పెద్దరాయి కానీ, మట్టి దిబ్బగానీ (వంకరల వల్ల ప్రక్క) చాలినంత దూరం లేనపుడు సదరు ప్లాటులను తిరస్కరించాలి.
- ఈ పరిస్థితిలో రెండు ప్రక్కలకు తిరిగి రాండమ్ పుస్తకాన్ని పరిశీలించి ప్లాటు యిమిడేటట్లుగా ఎన్నుకోవాలి. కానీ ఏ ఒక ప్రక్క చూసి సరిచేయకూడదు.
- సాళ్ల పద్ధతిలో ఒక సాలు ఎందుకు కలపాలి? మొత్తం 20 సాళ్లు వున్నాయనుకుందాము. 5 మీటర్లలో సరాసరి సాళ్ళు 5 అనుకోవాలి. కాలమ్ ను చూడగా 15 వచ్చిందనుకుందాము. అనగా 15వ సాలు మన ప్రయోగంలో ఉండాలి. అప్పుడు 15వ సాలును కలుపుకొని సరాసరి సాళ్ళను 5 సంఖ్యను కలిపినచో 19 సంఖ్యవచ్చునే కాని 20 సంఖ్య అయిన చివరి సాలుకు ఎంపిక అయ్యే అవకాశము లేదు. మన ప్రయోగ పద్ధతిలో అన్నిసాళ్ళకు అవకాశం వుండాలి. అందుకుగాను, ఒకసాలు కలుపు పద్ధతి సాళ్ళు విత్తుట లేదా నాటు పద్ధతిలో చాలా అవసరము.

## పంటకోత :

### పంటకోత ప్రయోగము నిర్వహించుటకు కావలసిన పరికరములు :

1. ప్లాటు పరిమాణము కొలుచుటకు టేపు ఉపయోగించాలి.
2. ప్రభుత్వము సరఫరా చేసిన త్రాసు మరియు తూకపు రాళ్ళు మాత్రమే ఉపయోగించాలి.
3. నాలుగు కర్రలు (PEGS) మరియు తాడు (ROPE).
4. పంట మార్పిడి చేయుటకు గోనె సంచి.

పంట పూర్తిగా పరిపక్వత చెంది, ఆయా ప్రాంతంలో మామూలుగా పంటకోత అవలంబించే దశకు వచ్చినపుడు, ప్లాట్లలో పంటను కోయడం జరుగుతుంది. వ్యవసాయదారునితో సంప్రదించి పొలం ఎంపిక తేదీని పంటకోత తేదీని నిర్ణయించాలి. అయినప్పటికీ, అనేక సందర్భాలలో కోత తేదీలో మార్పు ఉండవచ్చును. అట్టి సందర్భాలలో, ప్రాథమిక కార్యకర్త పంటకోత తేదీని ముందుగానే నిర్ధారించి, సంబంధిత సూపరువైజరుకు ఆ విషయాన్ని తెలియపరచాలి. ఎట్టి సందర్భంలోను పంటకోతను మాని వేయరాదు. ప్రాథమిక కార్యకర్త కూడా తనకు అనువైన విధంగా తేదీని

మార్చడానికి ప్రయత్నించరాదు. పంట పరిపక్వం చెందని లేదా అధికంగా పరిపక్వం చెందిన తరువాత ప్రయోగములు నిర్వహించరాదు అంతేకాక ప్రయోగాత్మక ప్లాటులోని పంటను కోత కోసేంతవరకు, ఎంపికయిన పొలంలోని ఎట్టి భాగాన్ని కోత కోయడానికై అనుమతించకుండా ఉండడం ఎంతయినా అవసరం. ప్రయోగాత్మక ప్లాటును ముందుగానే ప్రత్యేకించి పొలం ఎంపిక సమయంలో, స్పష్టంగా హద్దులు నిర్ణయించి, ప్లాటు విస్తీర్ణం నాలుగు మూలలా పెగ్గులను (కర్రలను) సరిగ్గా అమర్చేలా చూసి, ఆ ప్లాటు చుట్టూరా ఈ పెగ్గులను కలుపుతూ తాడు కట్టవలసి వుంటుంది. ఆ దారాన్ని గట్టిగా లాగి కట్టాలి. దానికి ఇరుప్రక్కలా వున్న మొక్కలను పరీక్షించాలి. వివిధ పంట విషయంలో కోతల కార్యకలాపాలకు సంబంధించి అనుసరించే కార్యవిధానాన్ని ఈ దిగువ క్లుప్తంగా తెలియపరచడమయింది.

## వరి పంట దిగుబడి ప్రయోగముపై సూచనలు :

1. వరి పంట ప్లాటు గుర్తించేటప్పుడు, ప్లాటు మడి లోపలనే ఇముడ్చుకొనదగినట్లే వుండాలి. ఈ విషయంలో తగుజాగ్రత్త తీసుకొన్నట్లయితే కొన్ని వరి మొక్కలను వదలివేయడంగాని,లేదా దిగుబడికి ఎలాంటి నష్టం కలగకుండా వుంటుంది.
2. ఎంపిక చేసిన మడిలో ప్లాటు కొరకు గుర్తించిన నిర్ధిష్టరేఖ వెలుపల దుబ్బులో సగం కంటే ఎక్కువ మొక్కలు వున్నట్లయితే, వాటిని వదిలిపెట్టి లోపలవున్న మొక్కలను మాత్రమే కోత చేయవలెను. లేనియెడల దుబ్బులోని సగం కంటే ఎక్కువ మొక్కలు నిర్ధిష్టరేఖ లోపల ఉన్నట్లయితే, వాటిని కూడా కలుపుకొని కోత చేసి దిగుబడిని లెక్కించవలెను.
3. ప్లాటులోపల ఉన్న ఏ ఒక్క వరి మొక్కను గాని మరియు కంకిని గాని వదలకుండా కోత అగునట్లు జాగ్రత్త వహించవలెను.
4. కోత అయిన వరిపంటను నూర్చుటకు అనుకూలముగా ఉన్న సమతల ప్రదేశమునకు తీసుకొని వెళ్లి నేలమీద వెడల్పాటి గుడ్డను గాని, గోనె సంచిని గాని, లేక చాపను గాని పరచి, కొన్ని గంటలు ఆరబెట్టి వరిగింజలను జాగ్రత్తగా రాలకొట్టవలెను కోత అయిన వరి మొక్కలను మడి నుండి నూర్చుటకు అనుకూలముగా వున్న ప్రదేశానికి తీసుకొని వెళ్లేటప్పుడు, కోత అయిన ఏ ఒక్క మొక్క కూడా నష్టపోకుండా జాగ్రత్త వహించవలెను.
5. పచ్చి ధాన్యంను ఆఖరి గ్రాము వరకు తూకంవేసి, వచ్చిన దిగుబడిని ఫారం–2లో నింపి ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయమునకు పంపవలయును.

## మొక్కజొన్న:

1. మొక్కను కాకుండా, కంకులు (కాబ్స్) లేదా ఇయిర్ హెడ్స్ మాత్రమే కత్తిరించడం ద్వారా మొక్కజొన్న పంటకోత కోయాలి ప్రతి కంకు (కాబ్)తో 5సెం.మీ. మించని కాడ ఉండేలా చూడడానికై జాగ్రత్త తీసుకోవాలి.
2. కంకులు(కాబ్స్) ఒకే మాదిరిగా పరిపక్వత చెందినపుడు స్థానిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటకోతను చేపట్టాలి.
3. మొక్కజొన్న విషయంలో, కంకులను లెక్కపెట్టి, కంకులపై వున్న తొడుగు తొలగించిన తర్వాత ఆ కంకుల బరువును తూయాలి.

## వేరుశనగ :

1. గుత్తుల రకం వేరుశనగ విషయంలో, ప్లాటులోపల వున్న మొక్కలను పైకి పీకడం ద్వారా పంటను కోయాలి. నేల గట్టిగా ఉన్నప్పుడు హ్యాండ్, హోస్ లను ఉపయోగించాలి వదిలివేసిన కాయలన్నిటిని సేకరించడానికై జాగ్రత్త వహించాలి ప్లాటు సరిహద్దుల లోపలవున్న అన్ని మొక్కల కాయలను ఈ మొక్కలలోని కొన్ని కాయలు ప్లాటుయొక్క మార్కు చేసిన సరిహద్దు వెలుపలఉన్నయా అనే వాస్తవంతో నిమిత్తం లేకుండా, ప్రయోగాత్మక ఫలసాయంగా పరిగణించడమవుతుంది.
2. కాయలను మొక్కలనుండి వేరు చేయాలి. సేకరించిన కాయలకు అంటుకొని వున్న మట్టిని వాటిని ఒకదానికొకటి రుద్దటం ద్వారా నెమ్మదిగా తొలగించాలి. ఆవిధంగా వచ్చిన శుభ్రమైన కాయలను బరువు తూచి వాటి బరువును ఫారం–2 లో రికార్డు చేయవలసి వుంటుంది.

## సోయాబీన్ :

1. ఈ పంట కొద్దిగా పరిపక్వత చెందినప్పుడు పంటకోత కోయాలి. విత్తనాలను కలిగిఉన్న కాయలు పగిలిపోవడాన్ని నివారించడానికై అధికంగా పరిపక్వత చెందడాన్ని నివారించాలి.
2. ప్రయోగాత్మక ప్లాటు చుట్టూరావున్న దారానికి పొడువునా ఉన్నట్టి మొక్కలను చేర్చేందుకు లేదా మినహాయించేందుకు కాండాలు ప్రాతిపదికగా ఉండాలి.
3. సరిగ్గా సరిహద్దుపై ఉన్న మొక్కలను ప్లాటులో చేర్చాలి. సగానికి పైబడి ప్లాటు వెలుపల వున్న మొక్కలను మినహాయించాలి.
4. ఇందులో వచ్చిన దిగుబడిని ప్రయోగాత్మక ఫలసాయంగా పరిగణించవలసి ఉంటుంది. కాయల నుండి గింజలను వేరుచేసి బరువు తూచి వాటి బరువులను ఫారం–2 నందు నమోదు చేయవలసి వుంటుంది.

**చెఱకు :**

1. ప్లాటు యొక్క సరిహద్దు తాడు లోపల వున్న చెఱకు మొక్కలను మాత్రమే ప్రయోగమునకు తీసుకొనవలయును. పరిపక్వం చెందని చెఱకు చివరి భాగమును మరియు చెఱకు గడ ఆకులను తొలగించి తూకము వేయవలయును.
2. తూకము వేయుటకు స్ప్రింగ్ బ్యాలన్స్ ను ఉపయోగించి చివరి 500 గ్రాముల వరకు తూకము వేయవలెను.
3. బెల్లం తయారీకోసం వినియోగించే చెఱకు శాతమును మొదటి గ్రామము నుండి తీసుకొనవలెను. మొదటి గ్రామములో వినియోగించని యెడల జాబితాలోని తదుపరి గ్రామమును వరుస క్రమములో ఎంపిక చేయవలెను.
4. కోసిన చెఱకు నుండి ఒకటి లేదా రెండు క్వింటాళ్ళు చెఱకును, చెఱకు రసం తయారు చేయుటకు తీసుకొనవలెను. చెఱకు లేదా బెల్లం యొక్క తూకమును నమోదు చేసిన పిదప వాటిని సంబంధించిన సాగుదారునికి అందజేయవలెను.

**పొగాకు :**

సాగుచేసే పొగాకు రకమును బట్టి వాటికోత, క్యూరింగ్ మరియు ప్రోససింగ్ వేరువేరుగా వుంటాయి.

**పొగాకు (వర్జీనియా) :**

పక్వదశకు వచ్చిన ఆకులను మాత్రమే కోయవలెను. ఈ ఆకులు మొక్క అడుగుభాగము నుండి పై భాగమునకు వుంటాయి. వీటిని ఉదయము లేదా సాయంకాలము వాతవరణం చల్లగా వున్నపుడు కోయవలెను. ప్రతికోతకు రెండు నుండి నాలుగు ఆకులు కోతకు వచ్చును. తక్కువ వ్యవధిలో సుమారు ఆరు నుండి ఎనిమిది కోతలు వచ్చును.

**పొగాకు (నాటు) :**

1. పొగాకు (నాటు) కోతలు ఒకటి లేదా రెండు కోతలలో పూర్తి అవుతుంది. కోత సమయములో మొక్క మొత్తమును కోసి తూకము వేయవలెను.
2. పొగాకు ఆకులను క్యూరింగ్ చేయడంలో రైతు అవలంభించిన విధానాన్ని ఉపయోగించవలెను. ప్రతి పికింగ్ కు వచ్చినటువంటి ఆకులను జాగ్రత్తగా లెక్కించి ఫారం-2 మరియు ఫారం–3నందు సంబంధిత గడిలో నమోదు చేయవలెను. క్యూరింగ్ సమయములో

ప్లాటులో దిగుబడి వచ్చిన అకులను పొలములోని మిగిలిన ఆకులతో కలియకుండా ప్రత్యేకంగా ఉండునట్లు చూడవలెను.

3. క్యూరింగ్ పూర్తి అయిన ఆకుల యొక్క తూకమును తూచి ఫారం-3 నందు నమోదు చేసిన పిదప మొత్తము దిగుబడిని సాగుదారునికి అందజేయవలెను.

## కంది, నువ్వులు, ఉలవ, మినుము మరియు పెసర :

1. పైన పేర్కొన్న పంటలు పరిపక్వతకు వచ్చిన వెంటనే కోతకోయవలెను. విత్తనములు కలిగి ఉన్నకాయలు (ప్రత్యేకంగా నువ్వులు) పగలకుండా/చిట్లకుండా వుండేటట్లు జాగ్రత్త వహించవలెను.
2. కంది, నువ్వులు పంటల విషయములో ప్రయోగపు పంట అంచుల యందు 50 శాతము కంటే ఎక్కువ కొమ్మలు ప్లాటు లోపలికి వున్న యెడల ప్రయోగమునకు తీసుకొనవలెను, లేనియెడల ప్లాటు నుండి తొలగించవలెను. పంటకోసిన తర్వాత పంటను తాడుతో కట్టలు కట్టవలెను.
3. ఈ కట్టలను చాపమీద గాని, గోనెసంచిపై గాని వుంచి పూర్తిగా ఎండువరకు ఆరబెట్టవలెను. స్థానిక పద్ధతిని అనుసరించడం ద్వారా పంటకోత చేపట్టవలెను.
4. **నువ్వులపంట** విషయంలో కట్టలను నిలువుగా వుంచి అన్ని కాయలు పూర్తిగా ఎండు వరకు కనీసం 5 రోజులు వరుకు ఉంచవలెను. కాయలు పూర్తిగా ఎండిన తరువాత చాప మీదగాని గోనెసంచి మీదగాని వుంచి కర్రలతో విత్తనములు పూర్తిగా కాయలనుండి వేరు చేయవలెను. వచ్చిన విత్తనములను శుభ్రపరచి తూకంను ఫారం-2 లో నమోదు చేయవలెను. ఫారం -3 పంపవలసిన పనిలేదు.
5. **పెసర పంటను** యొక్క మొదలు వరకు/అడుగుభాగం వరకు కోసిన వెంటనే కట్టలుకట్టి కనీసం 4/5 రోజుల వరకు ఎండుట కొరకు ఆరబెట్టవలెను. పంటపూర్తిగా ఎండిన తరువాత శుభ్రమైన గుడ్డపైనగాని/నేలపైనగాని నూర్పిడి చేయవలెను. స్థానిక పద్ధతిని అనుసరించడం ద్వారా పంటకోత చేపట్టవలెను. గింజలను వదిలివేయకుండా జాగ్రత్త పడవలెను. శుభ్రపరిచిన గింజలను తూకం వేసి ఫారం–2 లో నమోదు చేయవలెను.

   ఫారం–3 పంపవలసినపనిలేదు.

కొన్ని ప్రాంతాలలో పెసరపంట యొక్క కాయలను పికింగులుగా కోయడం జరుగుతుంది. ఈవిధంగా కోసిన కాయలను తూకంవేసి ఎండుట కొరకు గుర్తింపు వివరములు వ్రాసి ఆరబెట్టవలెను. పికింగులు ఉదయంపూట చేయడంవలన పెసరకాయలు పగలకుండా కాపాడుకోవచ్చును. ప్లాటు

యొక్క విస్తీర్ణం మార్పు చెందకుండా జాగ్రత్త వహించవలెను. పైవిధంగా పికింగు జరిగినపుడు వాటి ఫలితాలను ఫారం-2 మరియు ఫారం–3లలో సంబంధిత కాలంలో ఆముదం పంట మాదిరిగా నమోదు చేయవలెను.

**ఆముదము:**

ఆముదము కాయలు పరిపక్వ దశకు రాగానే పంటకోత ప్రారంభించవలయును. పంటకోత సమయములో ఆముదపు దిగుబడి కాయలరూపంలో ఉండును. పంటకోతకు గుర్తింపబడిన ప్లాటును, అన్ని కోతలు జరుగు వరకు ఎటువంటి మార్పులేకుండా తగు జాగ్రత్త వహించవలయును. పంటకోతల మధ్య వ్యవధి, ఆయా ప్రాంతీయ పద్ధతులననుసరించి నిర్ణయించవలయును.

ప్లాటు గుర్తింపునకు వినియోగించిన కర్రలు, తాడు ఎటువంటి పరిస్థితులలోను తొలగకుండా జాగ్రత్త వహించవలయును. ఒకవేళ సంబంధిత మార్కు చేయబడిన తాడు తొలగిపోయినప్పటికీ తదుపరి కోతకు మరలా తాడుతో మార్కుచేయుటకు వీలుగా జాగ్రత్త వహించవలయును. కాయలు శుద్ధిచేయుటకుగాను ఒకచోట చేర్చవలయును. ప్రతికోతలోను వచ్చిన ఆరని పచ్చికాయల తూకమును ఫారం–2 మరియు ఫారం–3లలో సంబంధిత గడిలో రికార్డు చేయవలయును.

**పత్తి :**

ప్రత్తి పంట పికింగుల మధ్య వ్యవధి 7/10 రోజులతో 3 నుండి 8 పికింగుల వరకు వచ్చును. మొత్తం పికింగులలో మధ్య వచ్చే పికింగులు యొక్క దిగుబడి అధికముగా వుండును. అన్ని పికింగులు పూర్తిఅగు వరకు ప్లాటు యొక్క నలుమూలలన వున్న కర్రలను వుంచవలయును. ప్లాటును, ప్లాటును కర్రల సహాయముతో తాడుతో గుర్తించవలెను. సాధ్యమైనంత వరకు పంటకోత ఉదయముననే పూర్తి అగునట్లు చూడవలెను.(ఎందుకనగా ప్రత్తికాయలు పగలకుండా వుండుటకు) ఒకగంట ఎండలో ఆరబెట్టిన తరువాత తూకము వేసి ఫారం -3 నిర్ణీత గడిలో నమోదు చేయవలెను. ఆఖరి పికింగు తూకం వేయునపుడు ఇది వరకు పికింగ్స్ లో వచ్చిన మొత్తము ప్రత్తిని కూడా కలిపి తూకమువేసి సరిచూసుకొనవలయును. మొత్తం దిగుబడిని సాగుదారునికి అప్పగించవలయును.

**మిరప :**

మిరపపంట అధికముగా పండించు గ్రామాలలో ఖరీఫ్,రబీ సీజనులో ప్రయోగములు నిర్వహించెదరు. సాధారణంగా సెప్టెంబరు/అక్టోబరు మాసములో ఎండిమిరప నాట్లు జరుగును. కొన్ని సంధర్భములలో ఆలస్యముగా కూడా నాట్లు జరుగును. సగటు దిగుబడి అంచనా వేయుటకు పక్వదశకు వచ్చిన మిరపపంట కోతలు ద్వారా వచ్చినటువంటి దిగుబడిని తీసుకొని దాని నుండి ఆరుదల నిష్పత్తి (పండు మిరప నుండి ఎండు మిరప)ని లెక్కించవలెను. కొన్ని సంధర్భాలలో

పచ్చి మిరపకు మార్కెట్ యందు ధర అధికముగా ఉన్నపుడు రైతు కొన్ని కోతలు కోసె అవకాశం వుంది. తదుపరి వచ్చే కోతలు ఎండు మిర్చి కొరకు వుంచడం జరుగుతుంది. అయితే ప్రాథమికకార్యకర్త ఎంపిక కాబడిన ప్లాటుకి సంబంధించి ఈవిధంగా చేయకుండా వుండేటట్లు తగు జాగ్రత్త వహించవలెను. కోతకు ముందుగానే రైతు యొక్క అనుమతితో అన్ని కోతలకు తప్పనిసరిగా హాజరు కావలెను. మొదటి,రెండు దిగుబడుల యొక్క తూకాన్ని ఫారం-2 లోను మరియు మిగిలిన కోతల యొక్క దిగుబడుల వివరములు ఫారం-3 నందు నమోదు చేయవలెను.

**సూచన :**

మొక్కజొన్న, సోయాబీన్, వేరుశనగ పంటలు అమిశ్రమముగా విత్తినచో స్థూల మరియు నికర దిగుబడులు ఒకటిగానే వుండవలయును. కాని మిశ్రమపంట అయినచో విత్తన నిష్పత్తి పద్ధతి లేదా వరుసలసంఖ్య పద్ధతిద్వారా కాని ప్రయోగపు దిగుబడి ఆధారంగా నికర దిగుబడిని లెక్కించి సంబంధిత గడులలో నమోదు చేయవలసి వుంటుంది.

**పంటకోత ప్రయోగాల పర్యవేక్షణ :**

వ్యవసాయశాఖ, గణాంకశాఖలకు చెందిన అధికార్లందరికి, కోతదశలో పర్యవేక్షణ కోసం కొన్ని ప్రయోగాలను కేటాయించడమవుతుంది. పర్యవేక్షించే అధికారి ఈక్రింది అంశాలు నెరవేరేటట్లు చూడవలసి వుంటుంది.

1. ఏ గ్రామాలలో ప్రయోగాల నిర్వహణను పర్యవేక్షించాలో, ఆ గ్రామాల జాబితాను తీసుకోవడం.
2. సంబందిత ప్రయిమరీ ఏజెన్సీ నుండి ప్రయోగాలను నిర్వహించేందుకు ఎంపిక చేసిన ప్లాట్లలో పంటకోత తేదీని తెలుసుకోవడం.
3. పంటకోత తేదీన గ్రామాన్ని కోత ప్రారంభమవడానికి ముందుగానే సందర్శించాలి.
4. ప్రయిమరీ వర్కర్ల కోసం ఏర్పాటు చేసిన పునశ్చరణ శిక్షణ శిబిరాలకు హజరుకావడం.
5. ఈ క్రింది విషయాలను తనిఖీ చేయడం
   (ఎ) పంటకోత కోసే ప్లాటు సర్వేనెంబరు ప్రదేశం గుర్తింపు
   (బి) సర్వే/సబ్ డివిజను నెంబరు, పొలం ఎంపిక యదార్థత.
   (సి) ప్లాటు కొలతలు అంటే ప్లాటు యొక్క పొడవు, వెడల్పు, కర్ణం
   (డి) తాడు ఉపయోగించడం ద్వారా సరిహద్దు మొక్కలను జాగ్రత్తగా వేరుచేయడమయిందా,
   (ఇ) పంట ఫలసాయాన్ని సక్రమంగా బరువు తూచారా,
6. పంటకోత దశలో తనకు కేటాయించిన ప్రయోగాల సంఖ్యను పర్యవేక్షించి, 2వ ఫారములో దిగుబడిని ధ్రువీకరించడం.

7. ప్లాటు దిగుబడిని గ్రామా సాధారణ దిగుబడితో పోల్చి, వ్యత్యసమునకు గల కారణాలు ఫారం 2లో పొందుపరుచడం.

8. పర్యవేక్షణాధికారి గారు ఫారం నింపి దానితో పాటు ఫోటో ముఖ్యప్రణాళికాధికారి గారికి పంపగలరు.

## పర్యవేక్షణ అధికారులు :

అర్థగణాంకశాఖ యొక్క గణాంకాధికారులు, సహాయ సంచాలకులు మరియు ఆ పై ఉన్నతాధికారులు అలాగే వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ సహాయ సంచాలకులు ఆ పై ఉన్నతాధికారులు ఈ ప్రయోగముల నిర్వహణపై పర్యవేక్షణ చేయవలెను.

అర్థగణాంకశాఖ మరియు వ్యవసాయశాఖ మరియు ఉద్యానవనశాఖ అధికారుల కోతస్థాయి (హార్వెస్ట్ స్టేజి)లో ప్రతిశాఖ వారు కనీసం 10 శాతం ప్రయోగాలను పర్యవేక్షణ చేయుదురు.

## తీసుకోవలసిన జాగ్రత్తలు :

పంట దిగుబడి ప్రయోగములలో తీసుకకోవలసిన జాగ్రత్తలు :

### అ. గ్రామం ఎంపిక :

ఎంపికైన ప్రతి గ్రామములోనూ కనీసం రెండు వేర్వేరు సర్వేసబ్ డివిజన్ భూముల్లో ఎన్నికైన పంట వుండాలి. లేనిచో మరో గ్రామాన్ని ఎంపిక చేయాలి.

### ఆ. సర్వేనెంబరు మడి/పొలం ఎంపిక :

ఎంపికైన సర్వేనెంబరులో పూర్తిగా పశుగ్రాసానికై విత్తబడినచో ఆ సర్వేనెంబరు భూమిని పరిగణలోనికి తీసుకోరాదు. దానికి బదులుగా మరో సర్వేనెంబరు భూమిని ఎంపిక చేయాలి. మడి/పొలం ఎంపికలలో కూడా ఈ పద్ధతినే అనుసరించాలి. విత్తనం మొలకెత్తక పోయినా, పశువులు మేసినా, పంటలు ఎండిపోయినా, అడంగల్(పహానీ)లో నమోదు చేసినచో అలాంటి పొలం/మడులను పరిగణనలోకి తీసుకోవాలి. అలాంటి పరిస్థితులలో దిగుబడి లేదని నిర్ధారించాలి. ప్రయోగానికి ముందుగానే పంట వేయబడినా, పంట పెరుగుదల సరిగాలేకున్నా, ఆ పొలం/మడి ప్రత్యామ్నాయంగా మరో పొలం/మడిని ఎంపిక చేయరాదు. అలాంటి సందర్భములో ప్రయోగము జరగలేదని నమోదు చేయాలి.

### ఇ. ప్లాటు గుర్తింపు :

యాదృచ్ఛిక సంఖ్యల ప్రకారం ప్లాటు పూర్తిగా మడిలో ఇమడాలి.

ప్లాటు యొక్క కర్ణము వరుసల పద్ధతులలో తప్ప మిగిలిన వాటిని తీసుకోవాలి ప్లాటును గుర్తించినపుడు ప్రక్కగల దుబ్బులు ఎక్కువ భాగం (అనగా 50 శాతం ఆపైన) లోపల వున్నచో ప్లాటు లోపలకు బయట ఉన్నచో ప్లాటు బయటకు వచ్చునట్లు చేయాలి.

**ఈ.** కోసిన తర్వాత దిగుబడి అయిన పంట ఏమాత్రం నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఉ.** పంటతూకం వేసేటప్పుడు తూకపు రాళ్ల సహాయంతో ప్రభుత్వము వారు సరఫరా చేసిన సున్నితపు త్రాసును ఉపయోగించాలి. అలా చేయనిచో సరైన తూకంరాదు. ఎండబెట్టు ప్రయోగం చేసేప్పుడు దిగుబడికి ఏలాంటి నష్టం కలగకుండా చూడాలి.

**ఊ.** ఎక్కువసార్లు కోతకు వచ్చు పంటల విషయంలో అన్ని కోతలకూ వచ్చు పంటల దిగుబడులను సక్రమంగా నమోదు చేయాలి.

**ఋ.** ఒక రిజిష్టరు నందు ఎంపిక కాబడిన గ్రామములను నమోదు చేయవలెను. ఫారములు వచ్చిన తేదీలు, ప్రయోగ ఫలితములు మొదలగు వాటిని నమోదు చేయవలెను.

**ఎ.** ఎన్నికైన గ్రామంలో ఎన్నికైన పైరు లేనప్పుడు దానికి బదులుగా మరోగ్రామాన్ని తీసుకున్నప్పుడు మొదటి గ్రామానికి కేటాయించిన రేండం నంబర్లను మాత్రమే పొలం/మడుల ఎన్నికకు ఉపయోగించాలి.

**ఐ.** ఒకవేళ బదులు గ్రామం వేరే పైరుకు ఎన్నిక కాబడినట్లయితే ఆ గ్రామానికి కేటాయించిన రాండమ్ నంబర్లను ఉపయోగించరాదు.



గౌరవ ఆర్థిక మరియు ప్రణాళిక మంత్రివర్యులు మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రణాళికశాఖ గారులచే EWMs,MPSO లకు పంపిణి.



తేది:05.10.2017న వ్యవసాయ గణానపై గణాంక అధికరులకు సంచాలకుల వారు శిక్షణ తరగతినిర్వహించడం జరిగినది దానికి వ్యవసాయశాఖ తరుపున శ్రీ. బలనాయాక్, సంయుక్త సంచాలకులు, శ్రీ. కుమారస్వామి ఉప సంచాలకులు హాజరై శిక్షణ ఇవ్వడం జరిగింది

# ఫారము – 1

## అర్థగణాంక శాఖ, తెలంగాణ ప్రభుత్వము

## ఆహార మరియు ఆహారేతర పంటల అంచనా వివరములు

సంవత్సరము ☐☐☐☐- ☐☐ సీజను (ఖరీఫ్ - 1/రబి - 2) ☐

పంట పేరు -------------------- కోడ్ ☐☐ నీటి పారుదల కలది -1/ లేనిది– 2 ☐

### 1. గ్రామము మరియు ప్రాథమిక కార్యకర్త వివరములు

జిల్లా ----------------- మండలము ---------------- గ్రామము ------------------------------------

ప్రత్యామ్నాయ మండలము ------------------- ప్రత్యామ్నాయ గ్రామము-----------------------

ప్రాథమిక కార్యకర్త పేరు ---------------- హోదా:(1) ఎ. యస్. ఓ (2) ఎ. ఇ. ఓ (3) హెచ్. ఓ ☐

గ్రామమును సందర్శించిన తేది ------------------ ఫారమును పంపిన తేది------------------------

జిల్లా కార్యాలయమునకు చేరిన తేది ---------------- రాష్ట్ర కార్యాలయమునకు చేరిన తేది ---------------

### 2. ఎంపిక చేయబడిన పొలము వివరములుః

| | ప్రయోగము - 1 | ప్రయోగము -2 |
|---|---|---|
| 1. ఇవ్వబడిన రేండమ్ నెంబరు | | |
| 2. గ్రామములోని గరిష్ట సర్వే నెంబరు/మొత్తము సర్వే నెంబర్లు | | |
| 3. రేండమ్ నెంబరును, గరిష్ట సర్వే నెంబరు/మొత్తము సర్వే నెంబర్లతో భాగించగా వచ్చిన శేషము | | |
| 4. తిరస్కరించబడిన సర్వే నెంబరు (తగు కారణములతో) (కోడ్) (సూచన –1) | | |
| 5. చివరకు ఎంపికైన సర్వే నెంబరు | | |
| 6. ఎంపికైన సర్వే నెంబరులోని సబ్ డివిజనుల సంఖ్య | | |
| 7. ఎంపికైన సర్వే నెంబరును, సబ్ డివిజనుల మొత్తము సంఖ్యతో భాగించగా వచ్చిన శేషము | | |
| 8. తిరస్కరించబడిన సబ్ డివిజను నెంబరు (తగు కారణములతో) (కోడ్) (సూచన – 1) | | |
| 9. చివరకు ఎంపికైన సబ్-డివిజన్ నెంబరు | | |
| 10. చివరకు ఎంపికైన సర్వే/సబ్-డివిజను నెంబరు | | |
| 11. చివరకు ఎంపికైన సర్వే/సబ్-డివిజను నెంబరు యొక్క విస్తీర్ణము (ఎకరములలో) | | |
| 12. ల్యాండ్ మార్క్ వివరాలు ( గుర్తింపు కొరకు) | | |
| 13. ఎంపికైన సర్వే/సబ్-డివిజను సంఖ్యలో గల పొలములో ఉన్న మళ్ళ సంఖ్య | | |
| 14. అ) ఎంపిక కాబడిన పొలము సాగుదారుని పేరు | | |
| ఆ) తండ్రి పేరు/భర్త పేరు | | |

| | | |
|---|---|---|
| ఇ) నివాస గ్రామము | | |
| ఈ) సంప్రదించవలసిన ఫోన్ నెంబరు | | |
| 15. కమతపు స్వభావము (కోడ్) (సూచన – 2) | | |

**సూచన – 1:** (1) ప్రయోగ పంట లేదు (2) మిశ్రమ పంట అయినచో ఎంపిక చేయబడిన పంట 10% కంటె తక్కువ (3) ప్లాటు ఇమడకుండుట (4) ప్రాధమిక కార్యకర్త సందర్శించుటకు ముందుగానే పంట కోయబడినది (5) ప్రయోగ పంట గల సర్వే/సబ్-డివిజను నెంబరు ప్రయోగము–1 నకు ఇదివరకే ఎంపిక కాబడినది.

**సూచన – 2:** స్వంతము –1, కౌలు -2, స్వంతము మరియు కౌలు -3, ఇతరములు -4

3. ప్లాటుల ఎంపిక: **(I) పంటలను వరుస క్రమములో నాటినప్పుడు**

| | ప్రయోగము - 1 | | ప్రయోగము - 2 | |
|---|---|---|---|---|
| | పొడవు | వెడల్పు | పొడవు | వెడల్పు |
| 1. నైరుతి మూల నుండి పొడవు, వెడల్పులు (అడుగులలో) | | | | |
| 2. పొడవు వెడల్పుల నుండి 7/13 అడుగులను తీసివేయగా వచ్చిన సంఖ్యలు | | | | |
| 3. ప్లాటు ఎంపికకు చూడబడిన రేండమ్ కాలమ్ | | | | |
| 4. ఎంపికైన రేండమ్ నెంబర్లు | | | | |
| 5. రేండమ్ నెంబరు ద్వారా సరిచూచుకొన్నచో ప్రయోగపు ప్లాటు ముడుచున్నదా?లేదా? | అవును/కాదు | | అవును/కాదు | |
| 6. లేని ఎడల తీసుకోబడిన ప్రత్యామ్నాయ రేండమ్ నెంబర్లు | | | | |

## (II) పంటలను ఒక దిశలో సాళ్ళ పద్దతిలో నాటినప్పుడు

| | ప్రయోగము - 1 | | ప్రయోగము - 2 | |
|---|---|---|---|---|
| | పొడవు | వెడల్పు | పొడవు | వెడల్పు |
| 1. మడిలోని మొత్తము సాళ్ళ సంఖ్య (పొలము వెడల్పు వైపునకు) | X | | X | |
| 2. ప్రయోగ పంట సరాసరి సాళ్ళ (5/10 మీటర్లలో) | X | | X | |
| 3. మడిలోని మొత్తము సాళ్ళ సంఖ్య నుండి సరాసరి సాళ్ళ సంఖ్యను తీసివేసి, 1 కలుపగా వచ్చిన సంఖ్య | X | | X | |
| 4. ప్లాటు ఎంపికకు చూడబడిన రేండమ్ కాలమ్ | | | | |
| 5. ఎంపిక కాబడిన రేండమ్ సాళ్ళ సంఖ్య | X | | X | |
| 6. మిక్కిలి పొడవైన సాళ్ళ యొక్క పొడవు (అడుగులలో) | | X | | X |
| 7. పొడవు నుండి 13 అడుగులను (కంది, ఆముదము, ప్రత్తి)/7 అడుగులను (చెరకు, మిరప, పొగాకు) తీసివేయగా వచ్చిన సంఖ్య | | X | | X |
| 8. చివరకు ఎంపికైన రేండమ్ అడుగుల సంఖ్య | | X | | X |

## (III) పంటలను రెండు దిశలలో సాళ్ళ పద్ధతిలో నాటినప్పుడు

| | ప్రయోగము - 1 | | ప్రయోగము - 2 | |
|---|---|---|---|---|
| | పొడవు | వెడల్పు | పొడవు | వెడల్పు |
| 1. మడిలోని మొత్తము సాళ్ళ (వరుసలు) | | | | |
| 2. పొడవు, వెడల్పుల సరాసరి సాళ్ళ ( 5/10 మీటర్లలో) | | | | |
| 3. మొత్తము సాళ్ళ నుండి సరాసరి సాళ్ళను తీసివేసి, 1 కలుపగా వచ్చిన సంఖ్య | | | | |
| 4. ప్లాటు ఎంపికకు చూడబడిన రేండమ్ కాలమ్ | | | | |
| 5. ఎంపిక కాబడిన రేండమ్ సాళ్ళ సంఖ్య | | | | |

## 4. వ్యవసాయ సాగు పద్ధతి వివరములు

| | ప్రయోగము - 1 | ప్రయోగము - 2 |
|---|---|---|
| 1. పంట నాటిన/విత్తిన తేది, వారము మరియు నెల | | |
| 2. పంటకోత/మొదటి పికింగ్ నిర్ణయించిన తేది, వారము మరియు నెల (సుమారుగా) | | |
| 3. ప్రయోగపు పంట ఎకరమునకు విత్తినవి (కి. గ్రా. లలో) | | |
| 4. వంగడము పేరు మరియు రకము సంఖ్య (కోడ్) | | |
| 5. పంట సాగు చేసిన విధానము (అమిశ్రమము -1/మిశ్రమము-2) | | |
| 6. సాగు చేసిన విధానము మిశ్రమము అయినచో ఒకే పంటగా వేయుటకు కావలసిన విత్తనములు (కి. గ్రా/ఎకరము) ( కాలం నెం 5 లో 2 వచ్చినపుడు మాత్రమే) | | |
| 7. ఎంపిక కాబడిన మడిలోని నేల రకము (కోడ్) (సూచన – 3) | | |

## 5. పంట యొక్క పరిస్థితి వివరములు

| | ప్రయోగము - 1 | ప్రయోగము - 2 |
|---|---|---|
| 1. నీటి సదుపాయము (కోడ్) (సూచన - 4) | | |
| 2. మడిలోని పంట పరిస్థితి (కోడ్) (సూచన - 5) | | |
| 3. పంట చెడిపోయినచో, కారణములు (కోడ్) (సూచన - 6) | | |
| ప్రయోగ పంట యొక్క దిగుబడి అంచనా (కి. గ్రా/ఎకరము) (సూచన - 7) | | |

6. ఎంపిక కాబడిన మడి పటము

ప్రయోగము – 1 ప్రయోగము – 2

**నైరుతి (sw)** **నైరుతి (sw)**

1. రైతు/సంబంధించిన వారి సంతకం 2. రైతు/సంబంధించిన వారి సంతకం ప్రాధమిక కార్యకర్త సంతకము

తేది

స్క్రూటినీ చేసిన అధికారి సంతకం & తేది హోదా:

హోదా:

---

సూచన – 3: ఒండ్రు - 1/గరప -2/ఒండ్రు గరప -3/ఇసుక -4/ఇసుక గరప -5/నల్లమట్టి -6/ నల్లరేగడి -7/లేతపసుపు -8/ఇతరములు – 9

సూచన – 4: వర్షాధారము-1/కాలువ-2/చెరువులు-3/బావి లేక గొట్టపు బావి-4/ఇతరములు-5

సూచన - 5: పంట బాగున్నది – 1/చెడిపోయినది – 2

సూచన - 6: వరదలు-11/అధిక వర్షములు-12/అనావృష్టి-13/పైరు తెగులు-14/నీరు నిల్వ-15/ వడగళ్ళు-16/మంచు -17/చవుడు నేల -18/ఇతరములు-19.

సూచన - 7: ప్రాధమిక కార్యకర్త పొలములోని వాస్తవిక పరిస్థితులను (నేల/వాన/నీటి/అనుకూల/ ప్రతికూల వాతావరణము) అన్వయించుచు ఎకరమునకు ఎన్ని బస్తాలు పండునో దాని బస్తా బరువు తెలుసుకొని కిలో గ్రాములలో దిగుబడి అంచనా ఇవ్వవలెను.



# ఫారము – 2

## అర్థగణాంక శాఖ, తెలంగాణ ప్రభుత్వము

## ఆహార మరియు ఆహారేతర పంటల అంచనా వివరములు

సంవత్సరము ☐☐☐☐ - ☐☐ సీజను ( ఖరీఫ్ - 1/రబి - 2) ☐

పంట పేరు------------------- కోడ్ ☐☐ నీటి పారుదల కలది -1/ లేనిది –2 ☐

**ప్రయోగం - 1**

**ప్రయోగం – 2**

**ఫారం – 1 ప్రకారం ప్లాటు ఎం పికకు తీసుకున్న** రేండమ్ కాలమ్ ☐☐ ☐☐

**ఫారం – 1 ప్రకారం ప్లాటు ఎం పికకు తీసుకున్న** రేండమ్ నెంబరు ☐☐ ☐☐

1. **గ్రామము మరియు ప్రాథమిక కార్యకర్త వివరములు**

జిల్లా----------------- మండలము---------------- గ్రామము-------------------- ప్రత్యామ్నాయ మండలము ---------------

ప్రత్యామ్నాయ గ్రామము---------------- ప్రాథమిక కార్యకర్త పేరు --------- హోదా: (1) ఎ. యస్. ఓ (2) ఎ. ఇ. ఓ (3) హెచ్. ఓ ☐

గ్రామమును సందర్శించిన తేది ---------------------- ఫారమును పంపిన తేది-----------------------

జిల్లా కార్యాలయమునకు చేరిన తేది ----------------- రాష్ట్ర కార్యాలయమునకు చేరిన తేది ------------

| **2. ఎంపిక చేయబడిన ప్లాటుల యొక్క వివరములు** | **ప్రయోగం - 1** | **ప్రయోగం – 2** |
|---|---|---|
| 2.1 ప్రయోగము కొరకు ఎంపిక చేసిన సర్వే/సబ్ డివిజను నెంబరు | | |
| 2.2 సాగుదారుని పేరు మరియు తండ్రి/భర్త పేరు | | |
| 2.3 ప్లాటు పరిమాణము (పొడవు, వెడల్పు) మీటర్లలో | పొడవు - వెడల్పు | |
| 2.4 (i) పంట సాగు చేసిన విధానము (అమిశ్రమము -1/మిశ్రమము-2)<br>(ఫారం నెం -1 లోని కాలం నెం 4.5 ప్రకారము) | | |
| 2.4 ( ii) పంట సాగు చేసిన విధానము మిశ్రమము అయినచో ,<br>ప్రయోగపు పంట వరుసలలో విత్తబడినది – 1/విత్తనం మిశ్రమము - 2 | | |
| **2.5 (ఎ) ఎంపికయిన మడి వరుసలలో విత్తబడినచో, ప్రయోగపు ప్లాటు (5 మీ./10 మీ.) లోని:-** | | |
| (అ) మొత్తం వరుసల సంఖ్య | | |
| (ఆ) ప్రయోగపు పంట యొక్క వరుసల సంఖ్య | | |
| (ఇ) అమిశ్రమముగా వేసినచో ప్రయోగపు ప్లాటులో పట్టు ప్రయోగపు పంట<br>యొక్క వరుసల సంఖ్య | | |
| **2.5 (బి) ప్రయోగపు పంటను ఇతర పంటలతో మిశ్రమముగా చల్లినచో:-** | | |
| (అ) ప్రయోగపు పంటకు వినియోగించిన విత్తనములు (కి. గ్రా/ఎకరము)<br>(ఫారం నెం -1 లోని కాలం నెం 4.3 ప్రకారము) | | |
| (ఆ) మిశ్రమ పంటకాకుండా ఒకే పంటగా వేయుటకు కావలసిన విత్తనములు<br>(కి. గ్రా/ఎకరము) (ఫారం నెం -1 లోని కాలం నెం 4.6 ప్రకారము) | | |

**3. ఎంపికయిన మడిలో నీటి వనరుల వివరములు**

| | | |
|---|---|---|
| 3.1 (అ) ప్రధాన జలాధారము (కోడ్) (సూచన – 1) | | |
| (ఆ) అనుబంధ జలాధారము (కోడ్) (సూచన – 2) | | |
| (ఇ) ఇచ్చిన తడుపుల సంఖ్య (wettings) (వరి పంటకు మినహా మిగతా పంటలకు తప్పని సరిగా వ్రాయాలి) | | |
| 3.2 నీటిఎద్దడి పైరుకి ఏదశలో సంభవించినది (కోడ్) (సూచన – 3) | | |

**4. పంటకు వాడిన ఎరువుల వివరముల (ఎకరమునకు)**

| | | |
|---|---|---|
| (ఎ) సేంద్రియపు ఎరువుల పేర్లు మరియు తూకము (టన్నులలో) | | |
| (బి) రసాయనిక ఎరువుల పేర్లు మరియు తూకము ( కేజిలలో) | 1 | |
| | 2 | |
| | 3 | |
| | 4 | |
| 4.1 పంటకు సోకిన తెగుళ్లు మరియు వివరములు | | |
| 4.2. వాడిన పురుగు మందులు ఎకరమునకు ( కేజిలలో లేదా లీటర్లలో ) | | |

సూచన – 1: వర్షాధారము-1/కాలువ-2/చెరువులు-3/బావి లేదా గొట్టపు బావి-4/ఇతరము లు-5

సూచన – 2: వినియోగించలేదు – 0/ కాలువ - 2/ చెరువు- 3/ బావి లేదా గొట్టపుబావి- 4/ ఇతరములు- 5

సూచన – 3: విత్తనము మొలకెత్తు దశ-1/దుబ్బు లేదా పెరుగు దశ- 2/ పువ్వు లేదా గింజ కలుగు దశ- 3/ సంబంధము లేదు- 4

| **5. పంటకోత దిగుబడి వివరములు:** | **ప్రయోగం - 1** | **ప్రయోగం – 2** |
|---|---|---|
| **(ఎ) పంటకోత నిర్ణయించిన తేది (ఫారం – 1 ప్రకారం)** | | |
| **(బి) పంటకోత ప్రయోగం జరిగిన తేది** | | |
| **(సి) తూకము వేసిన తేది** | | |
| **5.1 పచ్చిధాన్యపు తూకము కిలోలు/గ్రాములు** | | |
| **కంకుల సంఖ్య ( మొక్కజొన్న మరియు జొన్న పంటలకు)** | | |
| **5.2 మిశ్రమ పంట అయినచో ప్లాటులోని నికర తూకము (Net Weight) (కోడ్) (సూచన – 4)** | | |
| **5.3 మడిలోని పంటపరిస్థితి (కోడ్) (సూచన – 5)** | | |
| **5.4 పంట చెడిపోయినచో కారణములు (కోడ్) (సూచన – 6)** | | |
| **5.5 దిగుబడి నష్టము (కోడ్) (సూచన – 7)** | | |
| **5.6 గ్రామము సాధారణ దిగుబడి (ఎకరమునకు కేజీలలో)** | | |
| **5.7 గ్రామము సాధారణ దిగుబడికి, ప్రస్తుత దిగుబడికి వ్యత్యాసము ఉన్నచో దానికి కారణములు** | | |

| ప్రయోగం - 1 | | పికింగుల మధ్య వ్యవధి (రోజుల లో) | పచ్చిఆకుల / కాయల తూకము (కి.గ్రా.) | నికర తూకము (కి.గ్రా.) |
|---|---|---|---|---|
| పికింగు సంఖ్య | పికింగు తేది | | | |
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |
| 9 | | | | |
| 10 | | | | |
| 6. గ్రామములో పంటల ధరలు | | | 6.1 పంట రకము | |

| ప్రయోగం – 2 | పికింగుల మధ్య వ్యవధి (రోజులలో) | | పచ్చిఆకుల / కాయల తూకము (కి.గ్రా.) | నికర తూకము (కి.గ్రా.) |
|---|---|---|---|---|
| పికింగు సంఖ్య | పికింగు తేది | | | |
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |
| 9 | | | | |
| 10 | | | | |
| 6.2 యూనిట్ | | | 6.3 ధర (రూ. లో) | |

## 7. ప్రయోగ ప్లాటును చూపుతూ మడి పటము నమూనాను గీయవలెను

ప్రయోగము – 1

**నైరుతి (sw)**

ప్రయోగము – 2

**నైరుతి (sw)**

1. రైతు/సంబంధించిన వారి సంతకం

ప్రాధమిక కార్యకర్త సంతకము

2. రైతు/సంబంధించిన వారి సంతకం

తేది & హోదా:

8. ఆ మడిలోని మరియు గ్రామములోని పంటల యొక్క పరిస్థితిని ప్రత్యేకంగా సూచిస్తూ, తనిఖీ అధికారి అభిప్రాయములు విధిగా తెలుపవలెను.

తనిఖీ అధికారి సంతకము

తేది & హోదా :

స్క్రూటినీ చేసిన అధికారి సంతకము

తేది & హోదా :

సూచన – 4: ప్లాటులో మిశ్రమ పంట అయినచో (i) ప్రయోగపు పంట వరుసలలో విత్తినచో, ప్లాటులో కోయగా వచ్చిన పంట తూకము, ప్రయోగం పంట కింద ఉన్న వరుసల సంఖ్యచే భాగించి, అమిశ్రమముగా వేసినచో ఆప్లాటులో పట్టు వరుసల సంఖ్యచే గుణించవలెను. (ii) ప్రయోగపు పంట విత్తన మిశ్రమము అయినపుడు ఆ ప్లాటులో కోయగా వచ్చిన పంటను, ఎకరమునకు వాడబడిన విత్తనము తూకముచే భాగించి, అమిశ్రమ పంటగా వేసినచో పంటకు కావలసిన విత్తనముల తూకముచే గుణించవలెను.

సూచన – 5: బాగున్నది – 1/చెడిపోయినది – 2

సూచన – 6: వరదలు-11/అధిక వర్షములు-12/అనావృష్టి-13/పైరు తెగులు-14/నీరు నిల్వ-15/ వడగళ్ళు-16/మంచు -17/చవుడు నేల -18/ఇతరములు-19.

సూచన – 7: స్వల్ప నష్టము - (5% కంటె తక్కువ )-1/ ఒక మాదిరి నష్టము - (5 % - 25% )- 2/ ఎక్కువ నష్టము (25% - 50% ) -3/ అతి ఎక్కువ నష్టము ( 50% కంటె ఎక్కువ ) -4

---

GEN. INST: 1. ఆముదము, ప్రత్తి, మిరప పొగాకు మరియు పంటలకు అన్ని పికింగుల దిగుబడి వివరములు జాగ్రత్తగా నమోదు చేయవలెను. ఏ ఒక్క పికింగును వదలరాదు. దీని వలన రాష్ట్ర స్థాయి లో దిగుబడి అంచనాలు తగ్గిపోయే అవకాశం ఉన్నది.

GEN. INST: 2. కాలంనకు మరో కాలంనకు సహ సంబంధత సరిచూడవలయును.

GEN.INST:- 3. అసాధారణ/అతి తక్కువ దిగుబడులు ఉన్న యెడల కారణములను తప్పనిసరిగా నమోదు చేయవలెను. ముఖ్యముగా దిగుబడులకు సంబంధించి ఎలాంటి కొట్టివేతలు/సవరణలు గాని ఉండరాదు.

GEN.INST:- 4 వరి(పచ్చి ధాన్యము), చెరకు గడలు (ఆకులు తీసిన) (చెరకు పంటకు టన్నులలో), వేరు శెనగకాయలు (మొక్కల నుండి వేరుచేసిన), ప్రొద్దుతిరుగుడు (పూల నుండి వేరు చేయబడిన గింజల తూకము మొదలుగునవి పంట దిగుబడిగా నమోదు చేయవలెను

GEN.INST:- 5 స్క్రూటినీ చేసిన ఫారములో ఎలాంటి తప్పులు ఉన్న సంబంధిత అధికారిదే పూర్తి భాధ్యత

***GEN. INST: 6. ఈ గ్రామము A. S. 2.0 ఎన్నికైనచో సంబంధిత అధికారి పేరు, హోదా మరియు పర్యవేక్షించిన తేది, సంతకం***



# ఫారము - 3

**(పికింగ్ లకు సంబంధించిన పంటలకు)**

**అర్ధగణాంక శాఖ, తెలంగాణ ప్రభుత్వము**

**ఆహార మరియు ఆహారేతర పంటల అంచనా వివరములు**

సంవత్సరము ☐☐☐-☐ ☐☐ సీజను (ఖరీఫ్ - 1/రబి - 2) ☐

పంటపేరు -------------------- కోడ్ ☐☐ నీటిపారుదల కలది -1/ లేనిది–2 ☐

**1. గ్రామము మరియు ప్రాథమిక కార్యకర్త వివరములు**

జిల్లా------------------ మండలము --------------- గ్రామము-------------------------------

ప్రత్యామ్నాయ మండలము ---------------------- ప్రత్యామ్నాయ గ్రామము---------------------------

ప్రాథమిక కార్యకర్త పేరు ------------------------ హోదా: (1) ఎ. యస్. ఓ (2) ఎ. ఇ. ఓ (3) హెచ్. ఓ ☐

ఫారమును పంపిన తేది------------------------- జిల్లా కార్యాలయమునకు చేరిన తేది ----------------

రాష్ట్ర కార్యాలయమునకు చేరిన తేది --------------

**2. పంటకోత మరియు ఎండబెట్టిన పంటల యొక్క ఫలితములు**

| | ప్రయోగము - 1 | ప్రయోగము -2 |
|---|---|---|
| 2.1 ప్లాటులో పంటను కోసిన తేది | | |
| 2.2 కోసిన తేదిన తూకము వేయనిచో, తూకము వేసిన తేది | | |

**3.వర్జీనియా పొగాకు (ఆరబెట్టిన ఆకులు), ఎండు మిరపకాయలు, ఆముదము (ఎండిన గింజలు) యొక్క వివరములు**

ప్రయోగము - 1

| పికింగుల వరుస సంఖ్య | ఎండిన ఫలసాయము తీసుకున్న తేది | పొగాకు | | | ఎండు మిరపకాయలు/ ఆముదము | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆరిన ఆకుల సంఖ్య | ఆరిన ఆకుల తూకము (కి. గ్రా) | | ఎండబెట్టుటకు తీసుకున్న ఆముదము (కాయలు)/ ఎండు మిరపకాయల పంట తూకము (కి. గ్రా) | | ఎండబెట్టగా వచ్చిన పంట తూకము (కి. గ్రా) | |
| | | | కి | గ్రా | కి | గ్రా | కి | గ్రా |
| 1. | | | | | | | | |
| 2. | | | | | | | | |
| 3. | | | | | | | | |
| 4. | | | | | | | | |
| 5. | | | | | | | | |
| 6. | | | | | | | | |
| 7. | | | | | | | | |
| 8. | | | | | | | | |
| 9. | | | | | | | | |
| 10. | | | | | | | | |
| మొత్తం | | | | | | | | |

## ప్రయోగము - 2

| పికింగుల వరుస సంఖ్య | ఎండిన ఫలసాయము తీసుకున్న తేది | పొగాకు | | | | | | | ఎండు మిరపకాయలు/ ఆముదము | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆరిన ఆకుల సంఖ్య | ఆరిన ఆకుల తూకము (కి. గ్రా) | | | | | | ఎండబెట్టుటకు తీసుకున్న ఆముదము (కాయలు)/ఎండు మిరపకాయల పంట తూకము (కి. గ్రా) | | | | | | ఎండబెట్టగా వచ్చిన పంట తూకము (కి. గ్రా) | | | | | |
| | | | కి | | | గ్రా | | | కి | | | గ్రా | | | కి | | | గ్రా | | |
| 1. | | | | | | | | | | | | | | | | | | | | |
| 2. | | | | | | | | | | | | | | | | | | | | |
| 3. | | | | | | | | | | | | | | | | | | | | |
| 4. | | | | | | | | | | | | | | | | | | | | |
| 5. | | | | | | | | | | | | | | | | | | | | |
| 6. | | | | | | | | | | | | | | | | | | | | |
| 7. | | | | | | | | | | | | | | | | | | | | |
| 8. | | | | | | | | | | | | | | | | | | | | |
| 9. | | | | | | | | | | | | | | | | | | | | |
| 10. | | | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | | | |

ప్రతి పికింగ్ నుండి ½ కిలో. గ్రాము లేదా ½ కిలో. గ్రాము కంటే తక్కువ ఉన్న ఎడల మొత్తం ఫలసాయమును తీసుకొనవలెను.

ప్రాధమిక కార్యకర్త సంతకము

తేది

స్క్రూటినీ చేసిన అధికారి సంతకం

హోదా:

తేది & హోదా:

**సూచనలు:** 1. ఎండబెట్టుట మొదలుకొని ప్రతిరోజు తూకాలను నమోదు చేస్తూ చివరగా తూకాలు మార్పులేనపుడు, పూర్తిగా ఎండినదని భావించి, ఆ దిగుబడిని ఫారం - 3 లో నమోదు చేయవలెను. ఎండబెట్టు విషయములో ఏమాత్రం అశ్రద్ధ చూపినా రాష్ట్ర స్థాయిలో దిగుబడి అంచనాలు బాగా తగ్గిపోతాయి.

2. తూకం వేసేటప్పుడు చివరి 5 గ్రాముల వరకు కూడా తూచి హెచ్చు తగ్గులు లేకుండా ప్రత్యేక జాగ్రత్త వహించాలి.

3. పంట తూకాన్ని ప్రభుత్వము వారు సరఫరా చేసిన త్రాసు మరియు తూనికపు రాళ్ళను మాత్రమే ఉపయోగించాలి.

4. మిరప విషయములో కోతలు జరిగే సమయములో పచ్చికాయలకు మార్కెట్ గిరాకి ఉన్న ఎడల రైతులు కోతలో కోసి అమ్మడం జరుగుతుంది. అలాంటి తూకాలను కూడా నమోదు చేసుకోవాలి. అలా లేని ఎడల అంచనాలు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఫారం-3 లో అలాంటి తూకాలను నమోదు చేసి పచ్చికాయలు అమ్మినందు వలన ఎండబెట్టుట జరగలేదని రిమార్కు నమోదు చేయాలి.

5. పికింగ్ పంటలకు సంబంధించి కనీసం ఒక్క పికింగుకైనా ఎండబెట్టుట పూర్తి అయిన తరువాత వచ్చిన దిగుబడిని జిల్లా అధికారిచే ధృవీకరించవలెను.

6. స్క్రూటినీ చేసిన ఫారములో ఎలాంటి తప్పులు ఉన్నా సంబంధిత అధికారిదే పూర్తి భాధ్యత.

# ఫారము - 3

**(నాస్ పికింగ్ లకు సంబంధించిన పంటలకు)**

**అర్థగణాంక శాఖ, తెలంగాణ ప్రభుత్వము**

**ఆహార మరియు ఆహారేతర పంటల అంచనా వివరములు**

సంవత్సరము □□□□-□□ సీజను (ఖరీఫ్ - 1/రబి - 2) □

పంట పేరు --------------------- కోడ్ □□ నీటి పారుదల కలది -1/ లేనిది– 2 □

## 1. గ్రామము మరియు ప్రాథమిక కార్యకర్త వివరములు

జిల్లా-------------------- మండలము ------------------- గ్రామము-----------------------

ప్రత్యామ్నాయ మండలము----------------------- ప్రత్యామ్నాయ గ్రామము------------------

ప్రాథమిక కార్యకర్త పేరు ------------------------- హోదాః (1) ఎ. యస్. ఓ (2) ఎ. ఇ. ఓ (3) హెచ్. ఓ □

ఫారమును పంపిన తేది------------------------- జిల్లా కార్యాలయమునకు చేరిన తేది ----------

రాష్ట్ర కార్యాలయమునకు చేరిన తేది --------------

## 2. పంటకోత మరియు ఎండబెట్టిన పంటల యొక్క ఫలితములు

| | ప్రయోగము - 1 | ప్రయోగము -2 |
|---|---|---|
| 2.1 ప్లాటులో పంటను కోసిన తేది | | |
| 2.2 కోసిన తేదిన తూకము వేయనిచో , తూకము వేసిన తేది | | |
| 2.3 ప్లాటులో వచ్చిన పంట (ఆరబెట్టక ముందు) తూకము (కి.గ్రా) (ఫారము– 2 లోని 5.1 అంశములో తెలిపిన దిగుబడి ఇవ్వవలెను) | | |
| 2.4 ఆరబెట్టుట కొరకు తీసుకున్న పచ్చిపంట తూకము (కి.గ్రా) | | |
| 2.5 పూర్తిగా ఆరిన (రెండు తూకముల మధ్య వ్యత్యాసము లేకుండా తరువాత ఫలసాయము తూకము | | |
| 2.6 ఆరబెట్టుట పూర్తి అయిన తేది | | |
| 2.7 వేరుశనగ పప్పు కొరకు, ఆరబెట్టిన వేరుశనగ కాయలు 1కిలోగ్రాము లేదా 1కిలోగ్రాము కంటె తక్కువ ఉన్న యెడల మొత్తము పంట | | |
| 2.8 పైన తెలిపిన (కాలమ్ 2.7 లో) తూకము నుండి తీసుకున్న వేరుశనగ కాయలను వలిచిన తరువాత వచ్చిన పప్పు తూకము | | |

ప్రాధమిక కార్యకర్త సంతకము

తేది & హోదా :

స్క్రూటినీ చేసిన అధికారి సంతకం

తేది & హోదా :

ఎండబెట్టు ప్రయోగములో పచ్చి తూకాల నుండి ఈక్రింది తూకపు పరిమాణాలను ఎండబెట్టుటకు తీసుకోవాలి. ఒకవేళ కావలసిన పరిమాణము కంటే తక్కువ (పచ్చి తూకము) వచ్చినచో మొత్తం తూకాన్ని తీసుకొని ఎండబెట్టాలి.

| **క్రమ సంఖ్య** | **పంట పేరు** | **ఎండబెట్టుటకు అవసరమైన పరిమాణము (కేజీలలో)** |
|---|---|---|
| 1 | వరి | 1.000 |
| 2 | జొన్న | 2.000 |
| 3 | సజ్జ | 2.000 |
| 4 | రాగి | 2.000 |
| 5 | కొర్ర | 2.000 |
| 6 | పేరుశనగ | 2.000 |
| 7 | మొక్క జొన్న | 2.000 |
| 8 | ప్రొద్దు తిరుగుడు | 0.500 |
| 9 | మిరప | 0.500 (ప్రతి పికింగ్ కు) |
| 10 | ఆముదం | 0.500 (ప్రతి పికింగ్ కు) |
| 11 | పొగాకు | మొత్తం తీసుకొనవలయును |
| 12 | పసుపు | 2.000 |

**సూచనలు:** 1. ఎండబెట్టుట మొదలుకొని ప్రతిరోజు తూకాలను నమోదు చేస్తూ చివరగా తూకాలు మార్పులేనపుడు, పూర్తిగా ఎండినదని భావించి, ఆ దిగుబడిని ఫారం-3 లో నమోదు చేయవలెను. ఎండబెట్టు విషయములో ఏమాత్రం అశ్రద్ధ చూపినా రాష్ట్రస్థాయిలో దిగుబడి అంచనాలు బాగా తగ్గిపోతాయి.

2. తూకం వేసేటప్పుడు చివరి 5 గ్రాముల వరకు కూడా తూచి హెచ్చు తగ్గులు లేకుండా ప్రత్యేక జాగ్రత్త వహించాలి.

3. పంట తూకాన్ని ప్రభుత్వము వారు సరఫరా చేసిన త్రాసు మరియు తూనికపు రాళ్ళను మాత్రమే ఉపయోగించాలి.

4. ప్రాధమిక కార్యకర్త తాను నిర్వహించిన ఎండబెట్టు ప్రయోగాలలో కనీసం ఒక్క ప్రయోగముకైన ఎండిన దిగుబడిని జిల్లా లేదా డివిజినల్ అధికారిచే ధృవీకరించవలెను.

5. స్క్రూటినీ చేసిన ఫారములో ఎలాంటి తప్పులు ఉన్నా సంబంధిత అధికారిదే పూర్తి భాధ్యత.

# పండ్లు,కూరగాయలు మరియు చిరుపంటలపై పంటకోత ప్రయోగములు నిర్వహించు పద్ధతి

## ఉద్దేశ్యము :

విविధ రకములైన పండ్లు, కూరగాయల పంటలలో హెక్టారుకు సరాసరి దిగుబడిని, రాష్ట్రము మొత్తములో వాటి ఉత్పత్తికి సంబంధించిన ఖచ్చితమైన అంచనాలు తయారు చేయుటయే ఈ ప్రయోగముల ముఖ్య ఉద్దేశ్యమై ఉన్నది.

## ప్రాముఖ్యత :

పండ్లు, కూరగాయలు మానవుని ఆహారములో ముఖ్యభాగము, ఈ పంటల ఉత్పత్తి అంచనాలు ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన ప్రభుత్వ విధాన నిర్ణయములు చేయుటకు, ఆ పంటల ఆధారంగా గల పరిశ్రమలను స్థాపించుటకు మరియు ఆ పంటలకు సంబంధించిన జాతీయాదాయమును అంచనా వేయుటకు ఎంతగానో ఉపయోగపడును. పండ్లు, కూరగాయలు మరియు చిరుపంటలపై పంటకోత ప్రయోగములు 1982-83సంవత్సరము నుండి నిర్వహింపబడుతున్నవి. 1995-96వ సంవత్సరము వరకు ముఖ్యమైన 9 రకముల పంటలు అనగా (1) మామిడి (2) జీడిమామిడి (3) కొబ్బరి (4) నిమ్మ (5) బత్తాయి (6) అరటి (7) టొమాటో (8)ఉల్లి మరియు (9) పసుపులపై ప్రయోగములు నిర్వహింపబడుచున్నవి. 1996-97 సంవత్సరము నుండి అదనముగా 3 పంటలు అనగా (1) జామ (2) వంగ మరియు (3) బెండలను చేర్చి మొత్తము 12 పంటలపై ప్రయోగములు నిర్వహించుటకు నిర్ణయించబడినది. మామిడి, జీడిమామిడి, కొబ్బరి, నిమ్మ, బత్తాయి, అరటి, బెండ, వంకాయ మరియు పసుపు పంటలపై ప్రయోగములు సంవత్సరములో ఒక పర్యాయము మిగతా పంటలు అనగా టొమాటో, మరియు ఉల్లి పై రెండు పర్యాయములు అనగా ఖరీఫ్ మరియు రబీ ఋతువులలో నిర్వహించబడును.

## అంచనాలు తయారు చేయవలసిన పంటలు :

(అ) పండ్లు: 1. మామిడి 2. జీడిమామిడి 3. కొబ్బరి 4. నిమ్మ 5. బత్తాయి 6. జామ 7. అరటి

(ఆ) కూరగాయలు :1. టొమాటో (ఖరీఫ్ మరియు రబీ) 2. బెండ 3. వంగ 4. ఉల్లి (ఖరీఫ్ మరియు రబీ)

(ఇ) చిరుపంటలు: 1.పసుపు (PMFBY) (ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన) క్రింద పసుపు పంట మరియు ఉల్లి (రబీ) (PMFBY) ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన.

ఈ సర్వేలో ప్రతి పంట క్రింద కొన్ని గ్రామములు యాదృచ్ఛిక (రెండమ్ శాంప్లింగ్) పద్ధతి ఆధారముగా ఎంపిక చేయబడి, ఆ గ్రామములో యాదృచ్ఛికముగా గుర్తింపబడిన తోటల/చేనులలో నిర్వహింపబడిన పంటకోత ప్రయోగముల ద్వారా దిగుబడిని అంచనా వేయబడును.

పండ్లు కూరగాయలు మరియు చిరు పంటలపై జరుపబడు పంటకోత ప్రయోగముల పద్ధతులలో, పండ్ల తోటల ప్రయోగముల కొరకు ఎంపిక చేయబడిన తోటలోని కీలకమైన చెట్టు దానికి దగ్గరగా ఉన్న రెండు చెట్లు ఎంపిక చేయుట, కూరగాయలు మరియు చిరుపంటల ప్రయోగములలో ఎంపిక చేయబడిన పొలము/మడిలో ప్రయోగపు ప్లాటును నిర్ణీత కొలతలతో గుర్తు చేసి పంట దిగుబడులను అంచనా వేయుదురు. ఇంతేగాక పసుపు పంట విషయములో పచ్చి పసుపును 2 కేజీలను తీసుకొని ఉడికించి ఆరబెట్టి ఎండిన పసుపు కొమ్ములు బరువును ఇవ్వవలసి ఉండును.

పండ్లు కూరగాయలపై జరుపు ప్రయోగ పద్ధతులలో కొంత వ్యత్యాసమున్నందున, పద్ధతిలో వ్యత్యాసమున్న వాటికి సూచనలు వేరువేరుగా విపులముగా ఇవ్వబడినవి మరియు ప్రయోగముల ఎంపిక వివరములు, దిగుబడి ఫలితములు సమర్పించుటకు అవసరమగు ఫారములు చివర ఇవ్వబడినవి.

## ప్రతిరూప రచన (శాంప్లింగ్ డిజైన్) :

ఈ ప్రయోగములు బహుళదశ స్తరిత యాదృచ్ఛిక ప్రతిరూప పద్ధతిలో జరుపబడును. ఇందుకు మండలమును లేక ప్రక్క-ప్రక్క ఉన్న కొన్ని మండలముల సముదాయమును స్తరితముగాను, స్తరితములో ప్రయోగములు జరుపుటకు ఎంపికైన గ్రామములు మొదటిదశ యూనిటుగాను, ఆ గ్రామములలో ఎంపికైన తోటలు/సర్వే లేక క్షేత్రం(field) సబ్ డివిజన్ నెంబర్లు రెండవదశ యూనిటుగాను మరియు ఆ తోటలలో/పొలములలో ఎంపిక చేయబడిన చెట్లు/ప్రయోగ ప్లాటు ప్రతిరూపము యొక్క అంతిమ యూనిటుగాను ఉండును.

## ప్రతిరూప పరిమాణము (శాంప్లింగ్ సైజు) :

ప్రతిరూప పరిమాణము అనగా పంటక్రింద ఎంపికచేయు ప్రతిరూప గ్రామముల సంఖ్య రాష్ట్రస్థాయిలో సరాసరి దిగుబడుల అంచనాలకు కావలసినంత సునిశితత్వము సాధించు విధముగా నిర్ణయింపబడును. రాష్ట్రస్థాయిలో నిర్ణయింపబడిన ప్రతిరూప పరిమాణమును పంటక్రింద ఉన్న విస్తీర్ణమునకు అనుపాతములో ఆయా జిల్లాలకు కేటాయిస్తారు. జిల్లాకు కేటాయించిన ప్రతిరూప

పరిమాణమును పంట విస్తీర్ణము ఆధారముగా వివిధ స్తరితములకు కేటాయిస్తారు. ప్రతి స్తరితములోను ప్రతిరూప పరిమాణమునకు సరిపడునన్ని గ్రామములను యాదృచ్ఛిక పద్ధతిలో ఎంపిక చేయుదురు.

## గ్రామముల ఎంపిక (షెడ్యూలు 0.0) :

గ్రామముల ఎంపిక జిల్లాలోని ముఖ్యప్రణాళికాధికారి కార్యాలయములో చేయుదురు. ఒక్కొక్క ప్రయోగ పంటకు వేరువేరుగా షెఢ్యూలు ౦.౦ లో ఎక్కువ విస్తీర్ణము గల మండలములను వాటి కోడ్ నెంబర్ల ప్రకారము ఆరోహణ క్రమములో తీసుకొని 2/3 మండలములో ప్రయోగ పంటలు గల గ్రామములను వాటి కోడ్ నెంబర్ల ఆరోహణ క్రమములో వ్రాయవలెను.

2. గ్రామముల ఎంపిక జిల్లాలోని ముఖ్యప్రణాళికాధికారి చేయుదురు.
3. ఒక్కొక్క ప్రయోగ పంటకు వేరువేరుగా షెడ్యూలు 0.0 ఆధారముగా గ్రామాలను ఎంపిక చేయుదురు.
4. గ్రామాల ఎంపిక, ప్రయోగపంట క్రింద ఉన్న విస్తీర్ణం ఆధారముగా చేసుకొని, ఆయా మండలములో గ్రామములను వాటి కోడ్ నెంబర్ల ఆరోహణ క్రమములో వ్రాయవలెను.
5. ఇట్లు వ్రాసిన పిదప గ్రామములకు క్రమసంఖ్య ఇవ్వవలెను.
6. ఒక్కొక్క గ్రామములో ప్రయోగపంట క్రింద ఉన్న తోటల విస్తీర్ణములను షెడ్యుల్ 0.0లో 4వ గడి (కాలము)లో నమోదు చేయవలెను. 5వ గడిలో క్యుములేటివ్ మొత్తాలను ఇవ్వవలెను.
7. గ్రామము వారి క్యుములేటివ్ మొత్తము ఆధారముగా గ్రామములను ఎంపిక చేయవలెను.
8. మండలాల్లో నిర్ణయింపబడినన్ని గ్రామములను ఆ జిల్లాకు కేటాయించబడిన యాదృచ్ఛిక వరుసల సహాయముతో గ్రామములను (Random Coloumn) ఎంపిక చేయుటకు ఉపయోగించిన యాదృచ్ఛిక సంఖ్యలను 8వ గడిలో నమోదు చేయవలెను. ఎంపికచేసిన క్రమము (ఆర్డర్ ఆఫ్ సెలక్షన్)ను 9వ గడిలో వ్రాయవలెను.

### గ్రామముల ఎంపికకు ఉదాహరణ :

జిల్లా : సిద్దిపేట 18 : కేటాయించిన యాదృచ్ఛిక వరుసలు

ఒక సంఖ్య = 2 వ కాలము

రెండు సంఖ్యలు = 4 వ కాలము

మూడు సంఖ్యలు = 3 వ కాలము

నాలుగు సంఖ్యలు = రెండు, రెండు సంఖ్య వరుసలు అనగా 4,5 కాలము

| క్రమ సంఖ్య (గ్రామము) | మండలము పేర్లు (కోడ్ నెంబరు) | గ్రామము పేరు (కోడ్ నెంబరు) | గ్రామములోని మామిడి తోటల విస్తీర్ణం (ఎకరాలలో) | క్యుములేటివ్ మొత్తం విస్తీర్ణం (ఎకరాలలో) | రేంజ్ | | ఎంపిక చేసిన యాదృచ్ఛిక సంఖ్య | ఎంపికచేసిన క్రమము (ఆర్డర్ ఆఫ్ సెలక్షన్) |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | నుండి | వరకు | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | **సిద్దిపేట (01)** | | | | | | | |
| 1 | | చింతమడక 572976 | 4 | 4 | 1 | 4 | | |
| 2 | | మాచాపూర్ 572977 | 2 | 6 | 5 | 6 | | |
| 3 | | నారాయణరావు పేట్ 572979 | 6 | 12 | 7 | 12 | 0011 | 3 |
| 4 | | అంకంపేట్ 572981 | 3 | 15 | 13 | 15 | | |
| 5 | | రాఘవపుర్ 572982 | 12 | 27 | 16 | 27 | | |
| 6 | | పుల్లూర్ 572983 | 3 | 30 | 28 | 30 | | |
| 7 | | రావురుకల్ 572984 | 4 | 34 | 31 | 34 | | |
| 8 | | తోర్నాల్ 572985 | 2 | 36 | 35 | 36 | | |
| 9 | | బుస్సాపూర్ 572986 | 1 | 37 | 37 | 37 | 0037 | 7 |
| 10 | | వెంకటాపూర్ 572987 | 3 | 40 | 38 | 40 | | |
| 11 | | ఇర్కోడ్ 572990 | 14 | 54 | 41 | 54 | | |
| 12 | | మల్యాల్ 573000 | 2 | 56 | 55 | 56 | | |
| 13 | | గుర్రాల గొండి 573001 | 3 | 59 | 57 | 59 | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 14 | | జక్కాపూర్ 573002 | 1 | 60 | 60 | 60 | | |
| | | | | | | | | |
| | **చిన్నకోడూర్ (02)** | | | | | | | |
| 15 | | విట్టలాపూర్ 573003 | 1 | 61 | 61 | 62 | | |
| 16 | | అల్లీపూర్ 573004 | 2 | 63 | 63 | 64 | 0064 | 1 |
| 17 | | చౌడారం 573005 | 4 | 67 | 65 | 69 | | |
| 18 | | అనంతసాగర్ 573006 | 6 | 73 | 70 | 76 | | |
| 19 | | చెర్ల అంకిరెడ్డిపల్లె 573007 | 13 | 86 | 77 | 90 | 0081 | 2 |
| 20 | | మల్లారం 573008 | 13 | 99 | 91 | 104 | 0095 | 8 |
| 21 | | మేడిపల్లి 573009 | 2 | 101 | 105 | 107 | | |
| 22 | | చిన్నకోడూర్ 573010 | 1 | 102 | 108 | 109 | | |
| 23 | | మాచాపూర్ 573011 | 2 | 104 | 110 | 112 | 0111 | 6 |
| 24 | | గంగాపూర్ 573012 | 8 | 112 | 113 | 121 | | |
| | | | | | | | | |
| | **బెజ్జంకి (03)** | | | | | | | |
| 25 | | గుండారం 572488 | 5 | 117 | 122 | 127 | | |
| 26 | | వడ్లూర్ 572499 | 4 | 121 | 128 | 132 | | |
| 27 | | వీరాపూర్ 572502 | 2 | 123 | 133 | 135 | | |
| 28 | | బెజ్జంకి 572503 | 3 | 126 | 136 | 139 | 0139 | 4 |
| 29 | | కల్లెపల్లె 572504 | 5 | 131 | 140 | 145 | | |
| 30 | | చీలాపూర్ 572505 | 3 | 134 | 146 | 148 | | |
| 31 | | రేగులపల్లె | 1 | 135 | 149 | 150 | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 572506 | | | | | | |
| 32 | | పోతారం 572507 | 6 | 141 | 151 | 157 | 0155 | 5 |
| 33 | | ముత్తాన్నపేట్ 572508 | 2 | 143 | 158 | 160 | | |
| 34 | | గుగ్గిళ్ళ 572509 | 1 | 144 | 161 | 162 | | |
| 35 | | గాగిల్లాపూర్ 572510 | 4 | 148 | 163 | 167 | | |

**నోటు:** ఇట్లు ప్రయోగములు చేయవలసిన పంటలకు గ్రామములను వేరువేరుగా ఎంపిక చేయవలెను.

తోటల ఎంపిక మరియు ప్రయోగ చెట్ల ఎంపిక ప్రాథమిక క్షేత్ర ఉద్యోగి చేయవలెను.

## తోటల ఎంపిక (షెడ్యూలు1.0: మామిడి,జీడిమామిడి,కొబ్బరి,నిమ్మ,బత్తాయి మరియు జామతోటల ఎంపిక) :

ఎంపికైన ప్రతి గ్రామములోను ప్రయోగములు జరుపుటకై రెండు కాపుకు వచ్చిన తోటలను ఎంపిక చేయవలెను. ఇందుకుగాను ఎంపికైన గ్రామములోని తోటలన్నింటిని పహాణి ఆధారముగా సర్వేనెంబర్ల క్రమములో షెడ్యూలు 1.0లో నమోదుచేసి కాపుదల గల తోటలకు మాత్రమే క్రమసంఖ్యను ఇచ్చి వాటినుండి తోటలను యాదృచ్ఛిక పద్ధతిలో ఎంపిక చేయవలెను. తోట ఒకటి కన్న ఎక్కువ సర్వేనెంబర్లకు విస్తరించియున్న యెడల జాబితా తయారు చేయునపుడు పహాణిలో ముందు వచ్చు సర్వేనెంబరులోనే ఆ తోటను నమోదు చేయవలెను. కొంత భాగము కాపుకలిగి ఉండి, కొంతభాగము కాపుదల లేకున్నను అట్టి తోటలను కూడా ఎంపిక చేయవలెను. తోటలఎంపికకు వేరుగా యాదృచ్ఛిక సంఖ్యలు కేటాయింపబడును. వాటి ఆధారముగా కాపుదల గల రెండు తోటలు ఎంపిక చేయవలెను. ఫలసాయమున్న తోటలో అక్కడక్కడ కొన్ని చెట్లు కాపుకు రాకున్ననూ (ఇట్టివి 90 శాతంనకు మించరాదు.) అట్టి తోటలను కూడ కాపుదల గల తోటగా పరిగణించవలెను. ఒకే వ్యవసాయదారులకు తోటలోని కొంతభాగము కాపుదలకు వచ్చి, కొంతభాగములో కాపుదల లేకున్న యెడల కాపుదల ఉన్న భాగమును 7వ గడి(కాలము)లో చూపించవలెను. అదేవిధముగా చెట్లసంఖ్యను 8వ కాలములో చూపించవలెను. ఇట్టి తోటలలో కాపుదల గల భాగములో ప్రయోగములు జరుపవలెను.

### తోటల సంఖ్య 200 లోపు ఉన్నప్పుడు :

గ్రామములో తోటల సంఖ్య 200 అంతకు తక్కువ ఉన్నప్పుడు అవి అన్నియూ షెడ్యూలు 1.0 నందు నమోదు చేయవలెను.

### తోటలసంఖ్య 200లకు మించి ఉన్నప్పుడు :

గ్రామములో తోటలసంఖ్య 200లకు మించి యున్నప్పుడు వాటిని "సర్క్యులర్ సిస్టమాటిక్ రేండం శ్యాపింగ్" పద్ధతిన 200లకు కుదించవలెను. అదెట్లనగా, గ్రామములోని కాపుకు వచ్చినవి మరియు రానివి అన్నీ పహాణి సహాయముతో ఒక క్లుప్త జాబితా తయారు చేయవలెను. అన్నిటికీ ఒక క్రమసంఖ్య నీయవలెను. ఇది 200 తోటల ఎంపికకు "ఫ్రేమ్" (చట్రము)గా ఉపయోగపడును. జాబితా తయారు చేయునపుడు సబ్-డివిజన్ నెంబర్లకు కూడా క్రమసంఖ్యలు ఇవ్వవలెను. తరువాత జాబితాలో నమోదైన మొత్తం తోటలసంఖ్య (అనగా జాబితా యొక్క చివరి క్రమసంఖ్య)ను 200లతో భాగించగా, వచ్చిన భాగఫలము (కోషియంట్)ను విరామ(ఇంటర్ వెల్) సంఖ్యగా వాడుకోవలెను. యాదృచ్ఛికముగా జాబితాలోని తోటల నుండి ఒక తోటను ఎంపిక చేయవలెను. ఇది ఎంపికగాబడిన మొదటి తోటయగును. విరామసంఖ్య (ఇంటర్ వెల్) ను ఉపయోగించి మిగతా 199 తోటలను ఎంపిక చేయవలెను.

**ఉదాహరణ :**

జాబితా ప్రకారం గ్రామములోని మొత్తం తోటలసంఖ్య = 1735

విరామసంఖ్య (ఇంటర్ వెల్) (వి) 1735/200 = 8.675 లేక 8 (దశాంశ సంఖ్యలను వదిలి వేయాలి.)

యాదృచ్ఛిక నంబరు సహాయముతో ఎంపిక చేసిన 1వ తోట = 0943

రెండవ తోట (1వ తోట క్ర. సం + ఇంటర్ వెల్) = (943+8) = 951

మూడవ తోట (1వ తోట క్ర. సం + 2 X ఇంటర్ వెల్) = (943+16) = 959

100వ తోట – 943 + 792 (99 X ఇంటర్ వెల్ 8) = 1735

101వ తో – 943 + 800 (100 X ఇంటర్ వెల్ 8) = 1743-1735 = 8

102వ తోట – 943 + 808 (101 X ఇంటర్ వెల్ 8) – 1751-1735 = 16

200వ తోట – 943+1592 (199 X ఇంటర్ వెల్ 8) = 2535 -1735 = 800

ఈ విధముగా 200 తోటలను ఎంపిక చేసిన పిదప వీటికి మాత్రమే 1.0 షెడ్యూలులో వివరములన్ని సేకరించి వీటిలోని కాపు కాయు తోటలకు మాత్రమే క్రమసంఖ్యలను ఇచ్చి వాటి నుండి రెండు తోటలను యాదృచ్ఛిక పద్ధతిన ఎంపిక చేయవలెను.

## చెట్ల ఎంపిక (షెడ్యూలు 1.1) :

చెట్ల ఎంపికకు రెండు పద్ధతులు కలవు.

## వరుసలలో చెట్లు ఉన్నచో :

ఎంపికైన తోటలోని మొత్తం వరుసలను లెక్కించి వాటిలో ఒక వరుసను యాదృచ్ఛిక (రేండం) పద్ధతిలో ఎంపిక చేయవలెను. ఇందుకుగాను ఉపయోగించవలసిన యాదృచ్ఛిక నంబర్ల వరుస యివ్వబడును తరువాత ఆ వరుసలోని కాపు కాయు చెట్లను లెక్కించి వాటిలో ఒక చెట్టును యాదృచ్ఛికముగా ఎంపిక చేయవలెను వరుస ఎంపికకు వాడిన వరుస సంఖ్యల వరుసను (వాడిన సంఖ్య వాడరాదు) చెట్టు ఎంపికకు వాడవలెను. ఈ విధముగా ఎంపికైన మొదటి చెట్టును కీలక (కీ.ట్రీ) చెట్టు అందురు నాశనమైన చెట్ల స్థానంలో నాటబడి కాపుకు రాని చెట్లను పరిగణనలో తీసుకోరాదు అట్టి పరిస్థితిలో ఆ ఎంపిక రద్దు చేసి మరల ఒక కీలక చెట్టును ఎంపిక చేయవలెను. కీలకచెట్టు ఎంపికైన తరవాత ఆ చెట్టుకు అతి దగ్గరలోవున్న మరి రెండు చెట్లను ఎంపిక చేయవలెను.

ఈ రెండు చెట్లు అదే వరుసలో గాని ప్రక్క వరుసలలో గాని వుండవచ్చును. ఈ చెట్లఎంపిక వివరములు షెడ్యూలు 1.1 లో నమోదు చేయవలెను.

## వరుసలలో చెట్లు లేనియెడల :

తోట యొక్క నైరుతి మూల నుండి పొడవు వెడల్పు కాలి అడుగులలో లెక్కించి పొడవు నుండి 13 అంగలు, వెడల్పు నుండి 13 అంగలు తగ్గించి వరుస నెంబరుకు కేటాయించిన కాలములను ఉపయోగించి పొడవు కొలతకు వెడల్పు కొలతకు సమానమైన లేక తక్కువగానున్న రెండు యాదృచ్ఛిక సంఖ్యలు తీసుకొని వాటి సహాయముతో కేంద్ర బిందువును నిర్ధారించవలెను. కేంద్ర బిందువుకు దగ్గరగానున్న 3 చెట్లను ఎంపిక చేయవలెను. ఇట్లు ఎంపిక కాబడిన మూడు చెట్ల వివరములు షెడ్యూలు 1.1 లో ఇవ్వవలెను.

## అరటితోటల ఎంపిక (షెడ్యూలు -1.0) :

అరటి తోటల ఎంపిక పద్ధతిలోను మరియు యితర పండ్ల తోటల ఎంపిక పద్ధతిలో కొంత భేదమున్నందున అరటి తోటల ఎంపికలో అనుసరించవలసిన పద్ధతి ఈక్రింద యివ్వబడినది.

ఎంపికైన ప్రతి గ్రామములోను ప్రయోగములు జరుపుటకై రెండు తోటలను ఎంపిక చేయవలెను. ఇందుకుగాను ఎంపికైన గ్రామములోని పండ్ల తోటలన్నింటిని పహాణి ఆధారముగా అదే గ్రామములో షెడ్యూలు 1.0 లో నమోదు చేయవలెను. అనగా కూర కొరకు వేసిన తోటలను

ప్రయోగములకు పరిగణించరాదు. ఈ విధముగా నమోదు చేసిన తోటల నుండి రెండు తోటలను యాదృచ్ఛిక పద్ధతిలో ఎంపిక చేయవలెను. ఒకవేళ ఎంపికైన తోట ప్రస్తుత వ్యవసాయ సంవత్సరములో కోతకు రాదని నిర్ధారణ అయినచో దానిని తిరస్కరించి, కోతకు రాగల ప్రత్యామ్నాయ తోటలను చేయవలెను. తోటలో కనీసము రెండు వరుసలలో 10 మొక్కలు లేని యెడల అట్టి తోటలను ఎంపిక చేయరాదు.

## వరుసల ఎంపిక (షెడ్యూలు -1.1) :

నైరుతి దిక్కు నుండి తోట లేక మడిలోని వరుసల సంఖ్యను లెక్కింపవలెను. తూర్పు నుండి పడమర దిక్కునకు పొడవైన (లాంగెస్టురో) వరుస ఉన్నచో ఈ వరుసలను దక్షిణ దిశ నుండి తూర్పు, ఉత్తరదిశగా లెక్క పెట్టవలెను. ఒకవేళ పొడవైన వరుస దక్షిణము నుండి ఉత్తర దిశగ ఉన్నచో వరుసలను పడమర దిక్కు నుండి తూర్పుదిశగా లెక్క పెట్టవలెను. చివరి వరుస కూడా ఎంపిక అగుటకు అవకాశము కల్పించుటకై మొత్తము వరుసల నుండి ఒక వరుసను తగ్గించవలెను. ఇట్లు తగ్గించగా వచ్చిన వరుసల సంఖ్యకు సమానమైన లేక అంతకు తక్కువైన యాదృచ్ఛిక సంఖ్యను కేటాయించిన యాదృచ్ఛిక వరుసల నుండి తీసుకొని ఆ సంఖ్యకు సమానమగు వరుసను ఎంపిక చేయవలెను. ప్రయోగము కొరకు యిదే వరుసను ఉపయోగించవలెను. ఎంపికచేసిన ఈ వరుసలో గాని, తరువాతి వరుసలోగాని 5 చెట్లకు తక్కువ యున్న ఎడల ఆ యాదృచ్ఛిక వరుసను తిరస్కరించి మరియొక వరుసను ఎంపిక చేయవలెను.

## కీలక చెట్లు (కీ.ట్రీ) ఎంపిక :

ఎంపికైన యాదృచ్ఛిక వరుసలో ఉన్న మొత్తము చెట్లను లెక్కింపవలెను. ఆ వరుసలోని ఆఖరు చెట్టు కూడా ఆగుటకు అవకాశము కలిగించుటకు మొత్తము చెట్ల నుండి 4 తగ్గించి ఆ వచ్చిన నికర సంఖ్యకు సమానముగా లేక తక్కువ సంఖ్యను, కేటాయించి యాదృచ్ఛిక కాలము నుండి తీసుకొని దాని ప్రకారం కీలక చెట్టు ఎంపిక చేయవలెను.

## వరుసలోని ఇతర 4 చెట్లు మరియు రెండవ వరుసలో 5 చెట్ల ఎంపిక :

ప్రతి తోటలోను 10చెట్ల నుండి దిగుబడి తెలుసుకోవలయును. ఈ 5 చెట్లకు సమాంతరముగా ఉన్న ఎగువ వరుసలో ఉన్న 5 చెట్లను ఎంపిక చేయవలెను. ఒకవేళ పొలము/మడి క్రమరీతిలో లేక, మరి ఏవైనా యితర కారణముల కారణంగా రెండు వరుసలో 5 చెట్ల చొప్పున లేని యెడల ఆ కీలక చెట్టును తిరస్కరించవలెను. ఈవిధముగా కీలక చెట్టు వరుసలో 5 చెట్లు (కీలకచెట్లు+4)

మరియు ఎగువ వరుసలో వీటికి సమాంతరముగా 5 చెట్లు ఎంపిక అగు వరకు చూడవలెను. వీటిమధ్యలో యితర పంటలేమైన ఉన్నను వాటిని పరిగణించరాదు.

**కూరగాయలు (టమాట, బెండ, వంగ, ఉల్లి మరియు పసుపు) :**

ఈ పంటలు ఎంపికైన గ్రామాలలో ఎంపికైన పైర్ల పై రెండు వేర్వేరు సర్వే/సబ్ డివిజన్ లలో ప్రయోగాలు నిర్వహించాలి. ప్రాథమిక క్షేత్ర ఉద్యోగి తనకు కేటాయించిన పైరుకు ఎంపికైన గ్రామంలో రెండు సర్వే/సబ్ డివిజన్ నెంబర్లలో ఆ పంట విత్తబడినది లేనిది నిర్ధారించుకోవాలి. ప్రస్తుత లేక గత సంవత్సరపు పహాణీలను పరిశీలించి మరియు గ్రామంలోని రైతులను కలిసి విచారించినచో తెలియును. అన్ని విచారణలు జరిపిన తదుపరి ఆ గ్రామంలో ప్రయోగపు పైరు లేదని నిర్ధారణ జరిగితే అదే మండలంలోని మరో గ్రామాన్ని మొదటి గ్రామానికి ప్రత్యామ్నాయంగా ఎంపిక చేయాలి. ఈ విషయం ముఖ్య ప్రణాళికాధికారికి తెలియజేయాలి.'

గ్రామంలో పంటకోత ప్రయోగాలు రెండు సర్వేనెంబర్లలో చేయవలసి ఉంటుంది. కనుక ఆ రెండు సర్వే/సబ్ డివిజన్ నంబర్లను ఎంపిక చేయుటకు, నాలుగు అంకెలు గల రెండు నెంబర్లు ప్రయోగాలు చేయవలసిన ప్రతి గ్రామానికి ఇవ్వబడుతాయి. ఎంపిక కాబడిన గ్రామంలలోని చిట్టచివరి సర్వేనంబరుతో యివ్వబడిన రేండం నంబరును భాగించగా వచ్చిన శేషాన్ని ప్రయోగం చేయవలసి సర్వేనెంబరుగా ఎంపిక చేయాలి. ఒకవేళ సర్వేనెంబర్లలో కావలసిన పైర్లు విత్తునపుడు తరువాత సర్వేనంబరు నుండి చివరి సర్వేనంబరు వరకు మరియు ఒకటవ సర్వేనంబరు నుండి శేషంగా వచ్చిన సర్వేనెంబరు వరకు చూసి ఎంపికచేయాలి. ముందుగానే ఆ గ్రామంలోని రెండు సర్వే/సబ్ డివిజన్ నంబర్లలో కావలసిన పైరు విత్తబడినదని నిర్ధారణ చేసుకోవడం జరిగింది కాబట్టి ప్రయోగ పైరు వేసిన రెండు సర్వేనంబర్లు తప్పక దొరుకుతాయి. ఒకవేళ సరఫరా చేయబడిన రేండంనెంబరు గ్రామంలోని చివరి సర్వే సీరియల్ నంబరు కన్న చిన్నది అయినచో రేండంనెంబరుకు సమానమగు సర్వేనెంబరును ఎంపిక చేయాలి. అలాగే ఒకవేళ గ్రామ చివరి సర్వేనంబరుతో రేండంనెంబరును భాగించినపుడు "0" శేషము వచ్చినచో అ గ్రామ ఆఖరి సర్వేనంబరును ప్రయోగము కొరకు ఎంపిక చేయాలి.

**ఉదాహరణ:** సరఫరా చేయబడిన రేండం నంబర్లు

| <u>ప్రయోగం – 1</u> | <u>ప్రయోగం – 2</u> |
|---|---|
| 1165 | 0201 |

ఎంపిక కాబడిన గ్రామం యొక్క చిట్టచివరి సర్వేనంబరు 350 అయినట్లయితే 1165/350 శేషము 115, అంటే సర్వేనంబరు 115లో ప్రయోగము చేయాలి. సర్వేనంబరు 115లో ప్రయోగ పంటలేనట్లైతే 116 నుండి 350 వ సర్వేనంబరు వరుకు చూడాలి. వీటిలోనూ కావలసిన పైరు లేకుంటే 1 నుండి 114 చూడాలి. రెండవ ప్రయోగం విషయంలో యివ్వబడిన రేండంనంబరు అనగా 0201, గ్రామంలోని చిట్టచివరి నంబరైన 350 కన్న చిన్నది కాబట్టి సర్వేనంబరు 201 సర్వేనంబరును ఎంపిక చేయాలి. సదరు సర్వేనంబరులో ప్రయోగ పంటలేనపుడు పైన తెలిపిన పద్ధతి ప్రకారం సర్వేనంబరు ఎంపిక చేయాలి.

ఒకవేళ గ్రామం యొక్క చిట్టచివరి సర్వే నంబరు 233 అయినచో ప్రయోగము – 1 కై యివ్వబడిన రేండం నంబరు 1165 ను భాగించగా 1165/233– శేషం "0" వచ్చును. అపుడు సర్వే నంబరు 233 ప్రయోగము కొరకు ఎంపిక చేసుకోవాలి. దానిలో ప్రయోగపు పంటలేనిచో సర్వే నంబరు 1 నుండి చూసి పై పద్ధతి ప్రకారం చేసుకోవాలి.

## సబ్ డివిజన్ నంబరు ఎంపిక :

ఎంపిక కాబడిన సర్వే నంబరు భూమిలో ప్రయోగము చేయవలసిన పైరు వున్నదని నిర్ధారించబడినది ఆ సర్వే నంబరులో సబ్ డివిజన్ నంబర్లు లేనపుడు సదరు సర్వే నంబరును ప్రయోగం కొరకు ఎంపిక చేసుకోవాలి. సర్వే నంబరులో సబ్ డివిజన్లు ఉన్నప్పుడు, ఆ సబ్ డివిజన్ల సంఖ్యచే ఆ సర్వే నంబరును భాగించగా వచ్చిన శేషం సంఖ్యకు సమానమైన సంఖ్య గల సబ్ డివిజన్ సంఖ్యలో ప్రయోగం చేయాలి. ఆ సబ్ డివిజన్లో పంటలేనపుడు సర్వే నంబరును ఎంపిక చేసి పద్ధతి మాదిరిగానే సబ్ డివిజను నెంబరును ఎంపిక చేయాలి. ఉదాహరణః ఎంపిక కాబడిన సర్వే నెంబరు 201, దానిలో 8 సబ్ డివిజన్లు ఉన్నవనుకొందాం . అవి 201/1-ఎ, 1-బి, 1-సి, 1-డి, 2,3,4, ఎ మరియు 4 బి 201 ని చే భాగించగా 201/8 = 1 వస్తుంది. అంటె 1-ఎ సబ్ డివిజన్ లో ప్రయోగము చేయుటకు ఎంపిక చేయాలి. ఒకవేళ 1-ఎ లో పైరు లేనపుడు 1-బి నుండి 4-బి వరకు చూడాలి. సర్వే నంబరును దానిలోని మొత్తం డివిజన్లచే భాగించగా '0' శేషము వచ్చినచో చివరి సబ్ డివిజను నంబరును ఎన్నుకోవాలి. ఒక వేళ సబ్ డివిజన్ల సంఖ్య కన్న సర్వే నంబరు సంఖ్య చిన్నదైనచో ఆ సర్వే నంబరుకు సమానమైన సబ్ డివిజను నెంబరును ఎంపిక చేయాలి.

**ఉదా:** సర్వే నంబరు 2 లో 6 సబ్ డివిజన్లు ఉన్నట్లయితే 2 ను 6 చేత భాగించలేము కాబట్టి సబ్ డివిజను నంబరు 2 ను ఎన్నుకోవాలి.

ఇప్పుడు ప్రయోగం చేయుటకు సర్వే / సబ్ డివిజన్ నంబర్లు రెండు ప్రయోగాలకు ఎన్నికైనవి. తరువాత మడిని ఎన్నుకోవాలి.

## మడి ఎంపిక విధానం :

మడి అనగా (1) గట్లచే వేరుచేయబడి వుండుట (2) ప్రయోగానికి ఎంపిక గాబడిన పైర్లు లేదా వేరే యితర పైర్లచే వేరుచేయబడి వుండుట (3) పైర్లు వేయబడిన దిశలు వేరుగా వుండుటచే వేరు చేయబడి వుండుట (4) అదే పైరులో వాడిన విత్తనాలు రకాలను బట్టి కూడ మడిని వేరు గా గుర్తించాలి.

**ఉదా:** చేను/పొలంలో ఒక పైరు కొంత వరకు తూర్పు నుండి పడమరకు విత్తబడి తరువాత ఉత్తరం నుండి దక్షిణానికి కూడా విత్తబడి ఉంటుంది. వాటిని వేరువేరు మడులుగా పరిగణించాలి. ఈ విధంగా విత్తుట భూమి కోతను అదుపు చేయుటకు చేయబడుతుంది. ఈ పద్ధతి చాలా అరుదుగా వుంటుంది.

నిర్ణయింపబడిన సర్వే/సబ్ డివిజన్ ఒక రైతు ఆధీనంలో వుండి దానిలో యితర సర్వే/సబ్ డివిజన్లు కలిసి యుండి మధ్యగట్లు లేకుండా వుండుట జరుగుతుంది. ఈ విధంగా ఎంపికైన సర్వే/ సబ్ డివిజన్ నంబరులో యితర నంబర్లు కలిసి ఉన్నప్పుడు దానిని తిరస్కరించక అవి అన్నీ ఎంపికైన సర్వే/సబ్ డివిజన్ గా భావించి దానిలో ప్రయోగం చేయాలి. ఈ విషయాన్ని ఫారం–1 లో తెలియజేయాలి. మడి ఎంపికకు ఆ సర్వే/సబ్ డివిజన్ నంబరు యొక్క నైరుతి దిశను ముందుగా గుర్తించాలి. నైరుతి మూలకు దగ్గరలో నున్న మడిని ఎంపిక చేయాలి. ఒక వేళ రెండు మడులు నైరుతి దిశకు సమాన దూరంలో వున్న యెడల దక్షిణపు వైపున వున్న మడిని ఎంపిక చేయాలి.

ఒక రైతు యొక్క మొత్తం భూమిలో గల మడులలో నైరుతి మూల వున్న మడి పంటలేక ఖాళీ వుండవచ్చును. అలాంటప్పుడు పై సూచనను పాటించాలి. ఈ విధంగా ఎంపి కైన మడి ప్రయోగం చేయుటకు కావలసిన ప్లాటు పరిమాణమును యిముడ్చుకోగలిగినదై వుండాలి. లేనిచో ఆ మడిని తిరస్కరించి దాని ప్రక్కనున్న మడిని ఎంచుకోవాలి.

## ప్లాటు మార్కింగ్ చేయుట :

పై విధముగా ఎంపికైన మడిలో ప్రయోగానికి కావలసిన ప్లాటు గుర్తించుటకు రెండు యాదృచ్ఛిక సంఖ్యలను పొడవు, వెడల్పు నిమిత్తం ఉపయోగించాలి ఎంపికైన మడి యొక్క నైరుతి మూలను ముందుగా గుర్తించాలి. దాని ఆకారం వంకరగా గాని, త్రిభుజాకారంలో గాని, వృత్తాకారంగాని లేక మరి యో విధముగా వున్ననూ ఊహాత్మకంగా ఒక చతురస్రంగా లేక దీర్ఘ చతురస్రంగా కాని చేసుకొని నైరుతి దిశను గుర్తించాలి.

ప్లాటును గుర్తించుటకు నైరుతి దిశ నుండి తూర్పునకు, ఉత్తరమునకు అంచుల వెంట అంగలు వేస్తూ నడిచి వాటి సహాయముతో ప్లాటును గుర్తించాలి, నడిచిన మొత్తం అడుగులు నుండి 5 X 5 మీటర్ల ప్లాటుకు అయితే 7 అడుగులు చొప్పున, 2 X 2 మీటర్ల ప్లాటుకైతే 3 అడుగులు చొప్పున రెండు వైపుల వచ్చిన అడుగులు కొలతల నుండి తగ్గించి కేటాయించబడిన 1,2,3 యాదృచ్ఛిక సంఖ్యల (రెండం నంబర్ల) పట్టికలోని వరుసలను (కాలమ్స్) చూసి మిగిలిన అడుగులు సంఖ్యలకు సమానమైన లేక అంత కంటే తక్కువైన రేండం సంఖ్యను తీసుకోవాలి. ముందుగా పొడవునకు తరువాత వెడల్పునకు రెండం సంఖ్యలు చూడాలి.

**ఉదా:** టొమాటో పైరు పై ప్రయోగం అనుకుందాం. ప్లాటు పరిమాణం 5 X 5 మీటర్లు ఎంపికైన మడి యొక్క నైరుతి దిక్కు నుండి తూర్పుగా 60 అంగలు ఉత్తరపు దిక్కుగా 110 అంగలు ఉన్నవనుకుందాం.

పొడవు = 110.-7 = 103 (3 డిజిట్లు)

వెడల్పు = 60-7 = 53 (2 డిజిట్లు)




మీకు కేటాయించిన రేండం నంబర్ల కాలములలో ముందు పొడవునకు అనగా 103 అడుగులు కు మూడు డిజిట్లు కాలమును చూచి 103 కానీ అంతకు తక్కువ సంఖ్యను గానీ మొదట యేది వచ్చునో దానిని తీసుకోవలెను. తరువాత 53 రెండు డిజిట్ల సంఖ్య కాబట్టి దానికి సంబంధించి కేటాయించిన రెండు డిజిట్ల కాలము చూసి 53 లేక అంతకు తక్కువ సంఖ్యను తీసుకోవలెను. ప్రస్తుతం 103 కు 010, 53 కు 09 సంఖ్య వచ్చినవి అనుకుందాం.

మడి యొక్క నైరుతి దిక్కు ఇంతకు ముందే గుర్తించబడినది. ఆ నైరుతి దిక్కు నుండి ఉత్తరమునకు 10 అడుగులు నడిచి, అ బిందువు నుండి పైరు లోపలికి 9 అంగలు నడిచి అచట ఒక కర్ర పాతి గుర్తుగా వుంచాలి. అది ప్రయోగ ప్లాటు యొక్క వైరుతి మూల యెగును. ఈ మూల నుండి మెజరింగ్ టేపునుపయోగించి తూర్పుకు 5 మీటర్లు ఉత్తరానికి 5 మీటర్లు కొలచి కర్ణము 7.07 మీటర్లుగ వుండునట్లు చూడవలెను. అపుడు త్రిభుజాకారం యేర్పడుతుంది. నైరుతి దిశగా వుంచబడిన టేపు మూలను ఎదురుగావున్న దిశకు మార్చిన ఆ దిక్కు ఈశాన్యం అపుడు మనకు కావలసిన చతురస్రం ఏర్పడుతుంది.




## ప్లాటు గుర్తించు (మార్కుచేయు) నపుడు గమనించవలసినవి.

కర్ణము కొలతలు సరిచూడని యెడల ప్లాటు వైశాల్యంలో హెచ్చు తగ్గుల కలిగి దాని ప్రభావము దిగుబడుల పై కనిపించును. పొడవు, వెడల్పుల నుండి 2 X 2 మీటర్ల పరిమాణం ప్లాటుకు 3 అడుగులు చో ప్పున, 5 X 5 మీటర్ల పరిమాణంను ప్లాటుకు 7 అడుగులు చొప్పున తీసివేయడం వలన మనం మార్కు చేయబోయే ప్లాటు మడి హద్దులను దాటిపోకుండా వుంటుంది.

ప్లాటు యొక్క నాలుగు మూలలు నిర్ధారించిన పిదప కర్ణమును, పొడవు, వెడల్పు మరియొక మారు సరి చూచి నాలుగు మూలల చుట్టూ ఒక త్రాడు కట్టాలి. త్రాడు అంచుల వద్దనున్న మొక్కల మొదళ్ళు ఎక్కువ భాగం త్రాడుకు లోపలి వైపు వున్నచో ఆ మొక్కలను లోపలికి వేసి, తక్కువ భాగం ఉన్న మొక్కలను త్రాడు వెలుపలికి వేయాలి. త్రాడు లోపల వున్న మొక్కల నుండి మాత్రమే పంటలను ఏరుటకు/కోయుట చేయాలి.

## దిగుబడి వివరములు (షెడ్యూలు – 1.2) మామిడి, జీడిమామిడి, కొబ్బరి, నిమ్మ, బత్తాయి మరియు జామ :

దిగుబడి వివరములను ప్రాథమిక క్షేత్ర ఉద్యోగి షెడ్యూలు 1.2 లో యివ్వవలెను. వ్యవసాయ సంవత్సరములో ఎన్ని సార్లు పంట దింపిననూ అన్ని దిగుబడులు అయిన వెంటనే ఒక్కొక్క దిగుబడిలో వచ్చిన వివరములు షెడ్యూలు 1.2 లో చివర దింపు వరకు నమోదు చేసి రెండు ప్రతులు ముఖ్యప్రణాళికాధికారికి పంపించవలెను.

తోట యజమాని లేక లీజు దారుని ముందుగా సంప్రదించి యే చెట్టు నుండి యే రోజున కోత కోయుదురో ముందు గా తెలుసుకొని ఆ రోజున తోటకు వెళ్ళి అక్కడే షెడ్యూలు 1.2 లోని కాలములు నింపవలెను. తదుపరి దింపుకు నిర్ణయించిన తేదిని తెలుసుకోవలెను.

కొబ్బరి కాయల దింపులో ప్రతి దింపునకు వచ్చిన కాయల సంఖ్య యిచ్చిన చాలును. కాని మామిడి, జీడిమామిడి, నిమ్మ, బత్తాయి మరియు జామ దిగుబడి లెక్కించుటలో అనుసరించవలసిన పద్ధతి ఈ క్రింద యివ్వబడినది.

సాధారణముగా రాశిలోని మామిడి/నిమ్మ/బత్తాయి/జామకాయలను ఒక్కొక్క సారి 5 (ఒకచేతి) కాయలు తీసి మొత్తం కాయలను లెక్కించునపుడు ఒకేసారి కాకుండా అప్పుడప్పుడు

ఒక చేతికాయలను విడిగా ఒక చోట పెట్టవలెను. ఇట్లు 10 చేతులు అనగా 50 కాయల మచ్చు బరువును కిలో గ్రాములు/గ్రాముల వరకు సరిగా తూచి 1.2 షెడ్యూలులో యివ్వవలెను. రాశిలోని మొత్తం కాయల సంఖ్య కూడా యివ్వవలెను. ఒకవేళ దింపులో ఒక చెట్టు నుండి 50 కాయలకు లోపు దిగుబడి అయినచో వచ్చిన కాయల సంఖ్య ను మరియు బరువు ను ఇవ్వవలెను.

ఒకవేళ ఎంపిక చేసిన చెట్టుగాని చెట్టులోని కొంత ఫలసాయమును గాని యజమానికి కేటాయించబడినప్పటికీ ఆ భాగపు ఫలసాయమును గూడ పై రీతిగానే కాయల లెక్కింపునకూ, మచ్చు కాయల తూకమునకూ పరిగణలోనికి తీసుకోవలెను. వాటిని వదలివేయరాదు. జీడి మామిడి పిక్కలను లెక్కించి వాటిని పూర్తిగా తూకము వేసి మొత్తం బరువును కిలోలు/ గ్రాముల నమోదు చేయవలెను.

సహజముగా మామిడి సంవత్సరములో ఒకసారి బత్తాయి, జీడిమామిడి, జామ రెండు లేక మూడుసార్లు, నిమ్మ సంవత్సరము పొడవుననూ ఫలసాయమునిచ్చును. కనుక ప్రతి పంటలో యెన్ని పర్యాయములు దింపుట జరిగిన అన్ని మార్లు దింపుడు ఫలితములు సేకరించవలెను.

### అరటి తోటల దిగుబడి వివరము :

దిగుబడి వివరములను ప్రాథమిక క్షేత్ర ఉద్యోగి షెడ్యూలు 1.2 లో యివ్వవలెను. తోట యజమాని యే చెట్టు ఏ రోజున కోత కోయునో ముందుగా తెలుసుకొని ఆ రోజున తోటకు వెళ్ళి, 1.2 షెడ్యూలు లోని కాలముల నన్నింటినీ పూరించవలెను. అరటి గెల బరువు కిలో గ్రాములు/గ్రాముల వరుకు తూచి 6 వ కాలములో నమోదు చేయవలెను. రమారమీగా అరటి తొండము లేక కాడ (కాయలు లేకుండ) బరువు ఎంత వుండునో కిలో గ్రాము/గ్రాములలో తెలియ జేయవలెను. ఎంపిక జరిగిన తరువాత మొక్క యేదైన కారణము వల్ల చనిపోయిన ఆ స్థానములో వేరే మొక్కను ఎంపిక చేయరాదు. మొక్క చనిపోవుటకు కారణములు తెలియ పరచవలెను.

### కూరగాయలు, పసుపు పంటల దిగుబడి :

కూరగాయలు మరియు పసుపు ఏరుటకు/కోయుటకు నిర్ణయించి తేదీన ప్రయోగ ప్లాటు వద్దకు వెళ్ళి పొడువు, వెడల్పు మరియు కర్ణము కొలతలను మరియొక మారు సరి చూచి సరిగా నున్న వని నిర్ధారించుకొని ఎరుట/కోయుట చేయవలెను. కూరగాయలు పలుమార్లు కోయవలసి వచ్చును. కావున పంట ఎన్ని మార్లు కోయబడినదో, ప్రతి పికింగ్ లో వచ్చిన దిగుబడిని

కిలోలు/గ్రాముల వరకు తూచి పికింగ్ వారీగా ఫారం- II లో నమోదు చేసి ముఖ్య ప్రణాళికాధికారికి పంపవలయును.

పసుపు పంటకోత (త్రవ్వి తీయుట) ఒకేసారి జరుగును. కావున ప్రయోగము పూర్తి కాగానే (ఫారం – II) లో, ప్రయోగపు ప్లాటులో వచ్చిన పచ్చి పసుపును తూకము వేసి (కిలోలు/గ్రాములు) నమోదు చేయాలి.

**ప్రయోగము చేయవలసిన వివిధ పండ్ల తోటల యొక్క తోటల/చెట్ల ఎంపిక ఈ క్రింద నీయబడినది.**

| క్రమ సంఖ్య | పంటపేరు | ఎంపిక చేయవలసిన తోటలు | తోటకు ఎంపిక చేయవలసిన చెట్లు | రిమార్కులు |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | మామిడి | 2 | 3 | ఎంపిక చేసిన తోటలో కీలక చెట్టు మరియు దానికి దగ్గరగా నున్న రెండు చెట్లు |
| 2 | జీడి మామిడి | 2 | 3 | |
| 3 | కొబ్బరి | 2 | 3 | |
| 4 | నిమ్మ | 2 | 3 | |
| 5 | బత్తాయి | 2 | 3 | |
| 6 | జామ | 2 | 3 | |
| 7 | అరటి | 2 | 10 | ఎంపిక చేసిన తోటలో, ఎంపిక చేయబడిన వరులో కీలక చెట్టు దాని తరువాతి మరో 4 చెట్ల ఎంపిక మరియు ఆ వరుసకు సమాంతరముగా నున్న ఎగువ వరుసలో నున్న 5 చెట్ల ఎంపిక |

**ప్రయోగము చేయవలసిన కూరగాయల మరియు పసుపు పంటల యొక్క ప్లాటు కొలతలు ఈ క్రింద నీయబడినది :**

| క్రమ సంఖ్య | పంటపేరు | ప్లాటు పరిమాణము | కర్ణము | రిమార్కులు |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | **టొమాటో** | పొ. 5 మీ X వె. 5 మీ | 7.07 మీ | ఎంపిక చేసిన మడి పొడవు వెడల్పుల నుండి 7 అడుగులు ను తగ్గించవలెను. |
| 2 | **బెండ** | పొ. 5 మీ X వె. 5 మీ | 7.07 మీ | |
| 3 | **వంగ** | పొ. 5 మీ X వె. 5 మీ | 7.07 మీ | |
| 4 | **పసుపు** | పొ. 5 మీ X వె. 5 మీ | 7.07 మీ | |
| 5 | **ఉల్లి** | పొ. 2 మీ X వె. 2 మీ | 2. 83 మీ | ఎంపిక చేసిన మడి పొడవు వెడల్పుల నుండి 3 అడుగులు ను తగ్గించవలెను. |

## ప్రయోగమునకు కావలసిన పరికరములు (ఎక్విప్ మెంట్) :

పండ్ల తోటల ప్రయోగములకు, త్రాసు మరియు తూకపు రాళ్ళు కూరగాయలు మరియు పసుపు పంట ప్రయోగములకు కొలత టేపు త్రాసు మరియు తూకపు రాళ్ళు, త్రాడు, పెగ్స్ (కర్రలు).

## సమర్పించవలసిన షెడ్యూళ్ళు/ఫారములు :

పండ్ల తోటల ప్రయోగములు : షెడ్యూళ్ళు 1.0, 1.1, 1.2

కూరగాయల ప్రయోగములు : ఫారంలు - I & II

పసుపు పంట ప్రయోగములు : ఫారంలు - I & II, III

పై ఫారములు ఒక్కొక్కటి మూడు ప్రతులు వ్రాసి రెండు ప్రతులు ముఖ్య ప్రణాళికాధికారికి పంపించి మిగిలిన ఒక ప్రతిని ప్రాథమిక క్షేత్ర ఉద్యోగి తన వద్ద వుంచుకోవలెను.

| షెడ్యూలు నెం. | ఫార్మెట్ నెం. | పంట పేరు | రిమార్కులు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. 0 | 1 | మామిడి, జీడి మామిడి, కొబ్బరి, నిమ్మ, బత్తాయి, జామ | తోటల జాబితా |
| | 2 | అరటి | |
| 1. 1 | 3 | మామిడి, జీడి మామిడి, కొబ్బరి, నిమ్మ, బత్తాయి, జామ | తోటల మరియు చెట్ల ఎంపిక |
| | 4 | అరటి | |
| 1. 2 | 5 | మామిడి, జీడి మామిడి, నిమ్మ, బత్తాయి, జామ | దిగుబడి వివరములు |
| | 6 | కొబ్బరి | |
| | 7 | అరటి | |

ఫారంలు – III పసుపు పంటకు మాత్రమే పంపించవలసి యుండును. స్థానిక పద్ధతి ప్రకారముగా గాని లేక కోత ప్రయోగములో ప్లాటులో వచ్చిన దిగుబడి తూకము నుండి రెండు కిలోల పచ్చి పసుపును మాత్రము తీసుకొని (ప్రయోగపు ప్లాటులో దిగుబడి ఒకవేళ 2 కిలోల కన్నా తక్కువ వచ్చిన అట్టి మొత్తం దిగుబడిని తీసుకొని) ఉడికించి తూకములో మార్పు రానంత వరకు ఎండబెట్టి, నికరతూకమును ఫారం – III లో నమోదు చేసి వెంటనే ముఖ్య ప్రణాళికాధికారి (సి.పి.ఓ) గారికి పంపించవలెను.

**ఫార్మేట్ - 1** **అర్ధ గణాంక శాఖ, తెలంగాణ ప్రభుత్వము** **పంట పేరు:**

**పండ్లు కూరగాయల పంటల అంచనా** **సంవత్సరము : ........**

**1.0 షెడ్యూలు తోటల జాబితా**

**గుర్తింపు వివరములు:**

1. జిల్లా..................................................
2. మండలము..........................................
3. గ్రామము మరియు కోడ్..........................
4. ప్రాథమిక క్షేత్ర ఉద్యోగి పేరు,హోదా ..............................................................
5. గణన చేసిన తేది ..............................................
6. జిల్లా కార్యాలయమునకు పంపిన తేది .....................
7. రాష్ట్ర కార్యాలయమునకు పంపిన తేది .......................
